




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 212 | కర్నూలు | ఆదివారం ఆగష్టు 31 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## రాయలసీమను రతనాల సీమగా మారుస్తా

### ప్రతి చెరువును నీటితో నింపే ప్రయత్నం చేస్తా
### అభివృద్దిని అడ్డుకుంటున్న వైకాపాకు అడ్డుకట్ట వేస్తాం
### పరమసముద్రం సభలో చంద్రబాబునాయుడు




కుప్పం,ఆగస్ట్30( :రాయలసీమను రతనాలసీమగా చేసే బాధ్యత తనదని ముందే చెప్పానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో 110 చెరువులకు నీళ్లిచ్చే అవకాశం ఉంది. కుప్పంలో 520 చెరువులు ఉన్నాయి. గొలుసుకట్టు-చెరువులు ఉన్నాయి. చెక్‌డ్యామ్‌ల ద్వారా నీళ్లిచ్చే అవకాశం ఉంది. కృష్ణా జలాలను 730 కిలోమీటర్లు తీసుకొచ్చిన ఘనత తెదేపాది. ముఠా రాజకీయాలు లేకుండా చేసిన పార్టీ తెదేపా. హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 వల్ల 6 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుంది. 33 లక్షల మందికి తాగునీరు అందుబాటు-లో ఉంటు-ంది. పరిశ్రమలకు కూడా నీళ్లొస్తాయి. ఇప్పుడు కుప్పానికి నీళ్లొచ్చాయి. రాబోయే ఏడాదికి హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లిచ్చే బాధ్యత నాది. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వగలిగితే నా జన్మ సార్ధకమవుతుందన్నారు. 2014-2019 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టు కోసం రూ.12,500 కోట్లు- ఖర్చు పెట్టినట్లు చెప్పారు. కానీ, వైకాపా పాలనలో కేవలం రూ.2 వేల కోట్లు- ఖర్చుపెట్టారని విమర్శించారు. కుప్పం నియోజకవర్గంలో పర్యటించిన ఆయన.. పరమసముద్రం వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అనంతరం ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గేట్లతో సెట్టింగ్‌లు వేసి నీళ్లు కూడా బయటి నుంచి తీసుకొచ్చి నాటకాలాడిన ఘటనలు చూశాం. విమానం ఎక్కేలోపే నీళ్లన్నీ ఇంకిపోయిన పరిస్థితులు చూశాం. అసత్యాలు చెప్పడంలో వైకాపా దిట్ట. అసాధ్యాలను సుసాధ్యం చేయడం ఎన్డీయే లక్ష్యం అన్నారు. నీళ్లు వచ్చేసరికి వైకాపా నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. మల్యాలలో ప్రారంభించి కుప్పం పరమసముద్రానికి నీళ్లు తీసుకొచ్చాం. 27 లిఫ్ట్ ఇరిగేషన్లు పెట్టి ఎక్కడికక్కడ నీళ్లు తరలిస్తున్నాం. కుప్పానికి రెండేళ్ల కంటే ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి. గతంలో రాయలసీమలో కరవు వస్తే.. పశువుల కోసం రైలులో నీళ్లు తెప్పించి కాపాడుకున్నాం. నేను ఏ పని చేయాలన్నా వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తా. పవిత్రమైన సంకల్పం ఉంటే ఏ పనైనా జయప్రదమవుతుందన్నారు. పోలవరం-బనకచర్ల పూర్తయి వంశధార నుంచి పెన్నానది వరకు అనుసంధానం చేయగలిగితే కరవనేదే ఉ ండదన్నారు. నదుల అనుసంధానం ఉపయోగాన్ని తెలంగాణ నేతలు తెలుసుకోవాలి. నీళ్ల సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచిస్తున్నా. నీళ్లు లేనప్పుడే వాటి విలువ తెలుస్తుంది. జలాశయాల్లో నీటి నిల్వ ఎంత ముఖ్యమో, భూమినే జలాశయంగా తయారు చేసుకోవడం అంతకంటే ముఖ్యం. ఒక యజ్ఞం ద్వారా అభివృద్ధి కోసం ముందుకెళ్తున్నాం. దానిని భగ్నం చేసేందుకు వైకాపా అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. మీకు చేతనైతే అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడండని పిలుపునిస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. వైకాపా ఒక విషవృక్షంగా తయారైంది. మనం ఏ మంచి పని చేస్తున్నా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చైనా చేరుకున్న ప్రధాని మోదీ..
## ఏడేళ్ల తర్వాత ఇదే మొదటిసారి

బీజింగ్: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనాలో అడుగుపెట్టారు. షాంఘై సహకార సంస్థ శిఖరాఖ సదస్సు లో పాల్గొనేందుకు ఆయన తియాంజిన్‌కు చేరుకున్నారు. చైనాలో ప్రధాని పర్యటించడం ఏడేళ్ల తర్వాత ఇదే మొదటిసారి. చివరిసారిగా 2018లో ఆయన చైనాలో పర్యటించారు. 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో చైనా, భారత్ బలగాల మధ్య ఘర్షణల అనంతరం మోదీ చైనాలో పర్యటించడం కూడా ఇదే ప్రథమం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల బాదుడుతో విరుచుకుపడుతున్న క్రమంలో మోదీ




పర్యటన ప్రత్యేకత సంతరిం చుకుంది .చైనాలో అడుగుపెట్టిన ప్రధానికి ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. ప్రధాని తన పర్యటనలో భాగంగా ఆదివార ంనాడు షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సుకు హాజరవ ుతారు. మధ్యాహ్నం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అవుతారు.కాగా, మోదీ చైనా పర్యటన ఇరుదేశాల సంబం ధాలలో స్పష్టమైన మలుపు అని చైనా మీడియా, నెటిజన్లు ప్రశ ంసలు కురిపిస్తున్నారు. ట్రంప్ టారిఫ్‌లను వ్యతిరేకిస్తున్న మోదీ వైఖరిని ప్రశంసిస్తున్నారు.

## శాశ్వత శత్రువులు శాశ్వత మిత్రులు ఉండరు..
### రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: ఆత్మనిర్భర్ భారత్, రక్షణ రంగంలో స్వయం సమృద్ధి అత్యావశ్యకమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దేశాల మధ్య శాశ్వత శత్రుత్వం, శాశ్వత మిత్రత్వం అనేది ఉండదని, శాశ్వత ప్రయోజనాలు మాత్రమే ఉ ంటాయని నొక్కిచెప్పారు. అమెరికాతో టారిఫ్ ఉద్రిక్తతలు, ప్రధాన మంత్రి మోదీ చైనా పర్యటనలో నేపథ్యంలో ఇండియా-చైనా సంబంధాలపై భారత్ అనుసరిస్తున్న వైఖరిని ఆదివారంనాడిక్కడ జరిగిన ఓ జాతీయ మీడియా సదస్సులో రాజ్‌నాథ్ వివరించారు. 1. మన వ్యూహాత్మక అవసరాలకు అనుగుణంగా ఆత్మనిర్భరత అనేది చాలా ముఖ్యం. మనకు శాశ్వత శత్రుత్వం, శాశ్వత మిత్రత్వం అనేది ఉండదు. శాశ్వత ప్రయో జనాలే ఉంటాయి. ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్యపరంగా యుద్ధం తరహా పరిస్థితి ప్రస్తుతం ఉంది. అమెరికా అధ్యక్షుడు భారత్ వస్తువులపై 50 శాతం సుంకం విధించారు.



జాతీయ ప్రయోజనాల విషయంలో ఇండియా రాజీ పడదు. ఎవరు ఎంత ఒత్తిడి తెచ్చినా భారతదేశం రైతులు, చిన్న వ్యాపారులు, దుకాణదారులు, పశువుల పెంపకందారులు, సాధారణ ప్రజానీకం ప్రయోజనాలకు నిరంతరం ప్రాధాన్యతనిస్తుంది. ఇండియా ఎవరినీ శత్రువుగా భావించదు. ఇదే సమయంలో ప్రజల ప్రయోజనాలకు భంగం కలగనీయం. 2. సెల్ఫ్ రిలయెన్స్ అనేది కేవలం అడ్వాంటేజ్ కాదు, అనివార్యం. ప్రపంచం వేగంగా మారుతోంది. కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి. రక్షణరంగంలో ఇతరులపై ఎంతోకాలం ఆధారపడలేం. ప్రస్తుత పరిస్థితుల్లో స్వయం సమృద్ధి ఇటు ఆర్థిక వ్యవస్థకు మన భద్రతకు చాలా ముఖ్యం. 3. భవిష్యత్ యుద్ధ నౌకలన్నీ దేశీయంగానే తయారవుతారు. త్వరలోనే సుదర్శన్ చక్ర డిఫెన్స్ సిస్టంను ఆవిష్కరించనున్నాం. 4.స్వదేశీ డిఫెన్స్ సిస్టమ్‌ల సమర్ధత ఏమిటో పహల్గాం ఉగ్రదాడి అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో చాటి చెప్పాం. 5. 2014లో రూ.700 కోట్లు ఉన్న రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు ఇవాళ రూ.24,000 కోట్లకు పెరిగాయి. దిగుమతుదారు నుంచి ఎగుమతిదారుగా భారత్ ఎదిగింది.


## కుప్పం చేరుకున్న కృష్ణమ్మ



చిత్తూరు,ఆగస్ట్30: సొంత నియోజకవర్గం చిత్తూరు జిల్లా కుప్పం పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ కుప్పం మండలం పరమసముద్రం చెరువు వద్ద హంద్రీనీవా జలాలకు సీఎం జలహారతి ఇచ్చారు. పంచెకట్టుకుని సంప్రదాయ పద్ధతిలో కృష్ణమ్మకు జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు సీఎం చంద్రబాబు.. వేద మంత్రోచ్ఛారణల మధ్య కృష్ణమ్మకు పసుపు, కుంకమ సమర్పంచి జలహారతి ఇచ్చారు.. ఈ జలహారతి కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కుప్పం స్థానిక టీడీపీ నేతలు, ప్రజలు పాల్గొన్నారు.. తమ నియోజకవర్గానికి కృష్ణా జలాలు రావడంపై సంతోషాన్ని వ్యక్తం చేస్తూ.. జై చంద్రబాబు... జైజై చంద్రబాబు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు కుప్పం ప్రజలు..కుప్పంలో స్త్రీ శక్తి బస్సులో ప్రయాణించారు ముఖ్యమంత్రి చంద్రబాబు .. మహిళలు, రైతులతో కలిసి బస్సులో ప్రయాణించారు.. కుప్పం బ్రాంచ్ కెనాల్ వరకు మహిళలు, రైతులతో సంభాషిస్తూ బస్సులో ప్రయాణం చేశారు. స్త్రీ శక్తి పేరుతో అందిస్తున్న ఉచిత బస్సు సదుపాయం ఎలా ఉందని మహిళలను అడిగి తెలుసుకున్నారు.. తాము ఎక్కడికి వెళ్లినా ఇబ్బంది లేకుండా... ఫ్రీ బస్సులో వెళ్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు మహిళలు.. చక్కటి సదుపాయాన్ని కల్పించారని.. తమకు డబ్బులు ఆదా అవుతున్నాయని సీఎంతో చెప్పారు.. హంద్రీ - నీవా ద్వారా కృష్ణా నీళ్లు తొలిసారి కుప్పానికి వచ్చాయి.. కాల్వల్లో నీళ్లు చూశారా..? చెరువులు నిండాయా అంటూ చంద్రబాబు ఆరా తీశారు.. తొలిసారి కుప్పానికి కృష్ణమ్మ వచ్చిందని... చాలా సంతోషంగా ఉందని రైతులు, మహిళలు సీఎం చంద్రబాబు తెలియజేశారు.. మొత్తంగా సీమ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. కరువు సీమ కాదు.. ఇక నుంచి ధాన్య రాశులను పండించే రతనాల సీమ అని చెప్పుకునే సమయం ఆసన్నమైంది. కృష్ణా జలాలు కుప్పం చేరటమే అందుకు కారణం. శ్రీశైలం నుంచి కృష్ణమ్మ వందల కిలోమీటర్లు ప్రయాణించి కుప్పం చేరుకోవడంతో రాయలసీమలో ఆనందోత్సాహం నెలకొంది. కృష్ణా జలాలు కుప్పం చేరిన వేళ జలహారతి ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు శుక్రవారం కుప్పం చేరుకున్నారు. సీమకు పూర్తిస్థాయిలో కృష్ణా జలాలు అనే కలను చంద్రబాబు నిజం చేశారని కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. సీమలో ప్రాజెక్టులు మొదలుపెట్టింది ఎన్టీఆర్ అయితే వాటిని ముందుకు తీసుకువెళ్లింది చంద్రబాబు నాయుడు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అతి తక్కువ వర్ష పాతం ఉండే సీమ జిల్లాల్లో నీళ్లతోనే సీమ ప్రజల స్థితిగతులు మారుతాయని హంద్రీ నీవాకు ఉమ్మడి రాష్ట్రంలో 1999 జులై 9 చంద్రబాబు శంకుస్థాపన చేశారు. 2014 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం భారీ ఎత్తున సాగునీటి ప్రాజెక్టులపై నిధుల ఖర్చు చేయడం వల్ల ఇవాళ హంద్రీనీవా నీళు చిత్తూరు జిల్లాలో చివరి ఆయకట్టు- భూములకు చేరాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాగు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే లక్ష్యంతో హంద్రీనీవా ప్రాజెక్టుపై 2014-19 మధ్య రూ.4,183 కోట్లు- ఖర్చు పెట్టారు చంద్రబాబు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రికార్డు స్థాయిలో కేవలం 100 రోజుల్లో మెయిన్ కెనాల్ విస్తరణ, లైనింగ్ పనులు పూర్తి చేసి ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కులకు పెంచారు. హంద్రీనీవా కాల్వ విస్తరణ పనులతో సీమకు జలకళ వచ్చింది. ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తంగా 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతోంది. విస్తరించిన కాల్వల ద్వారా పరుగులు పెడుతున్న కృష్ణమ్మ 19 నియోజకవర్గాలను తాకింది. 10 రిజర్వాయర్‌లను నింపుతోంది. కర్నూలు జిల్లాలో కృష్ణగిరి, పత్తికొండ, అనంతపురం జిల్లాలో జీడిపల్లి, పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లు నిండాయి. సత్యసాయి జిల్లాలో మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి... అన్నమయ్య జిల్లాలోని శ్రీనివాసాపురం, అడవిపల్లి రిజర్వాయర్లు నిండుతున్నాయి. అలాగే గాజుల దిన్నెకు నీరు చేరింది. హంద్రీనీవా ఆయకట్టు-లో చిట్ట చివరి జిల్లా చిత్తూరు. చిత్తూరు జిల్లాలో 16 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్నా... కేవలం 6 లక్షల ఎకరాలకే సాగునీరు అందుతోంది. మిగిలిన 10 లక్షల ఎకరాలకు సాగునీరిస్తే...రైతన్నకు నీటి కొరతే ఉండదు. హంద్రీనీవా రెండో దశ పనులు పూర్తి చేసి జిల్లాలోని 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు ప్రభుత్వం ఇవ్వనుంది.

## మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు అప్లై చేసుకున్న జగదీప్ ధన్‌ఖడ్

ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేశారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది. అయితే, ఇప్పుడు ఆయన మాజీ ఎమ్మెల్యే పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నారు.ధనఖడ్ గతంలో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికైన విషయం తెలిసిందే. 1993 నుంచి 1998 వరకూ అజ్మేర్‌లోని కిషన్‌గఢ్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. నిబంధనల ప్రకారం.. రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యే రూ.35వేల పింఛనుకు అర్హులు. ఈ రూల్స్ ప్రకారం.. ఆయన 2019 జులై వరకూ మాజీ శాసనసభ్యుడిగా ధన్‌ఖడ్ పెన్షన్ పొందారు. అయితే, పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమితులవడంతో పెన్షన్ ఆగిపోయింది. 2019 నుంచి 2022 మధ్య పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2022 ఆగస్టులో ఉ పరాష్ట్రపతిగా నియమితులయ్యారు. ఇప్పుడు ఉ పరాష్ట్రపతిగా తన పదవీకాలం ముగియడంతో మాజీ ఎమ్మెల్యేగా తన పెన్షన్‌ను తిరిగి ప్రారంభించాలని



కోరుతూ ధన్‌ఖడ్ రాజస్థాన్ అసెంబ్లీ సచివాలయానికి కొత్తగా దరఖాస్తు పెట్టుకున్నారు. ఈ విషయాన్ని రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ వాసుదేవ్ దేవనాని తాజాగా వెల్లడించారు. మాజీ ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్ మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు దరాఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. దానికి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.కాగా, రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యేకు రూ.35వేల పెన్షన్ వస్తుంది. అంతేకాదు వయసు ఆధారంగా ఆ మొత్తంలో పెంపు కూడా ఉ ంటుంది. 70 ఏళ్లు దాటిన మాజీ ఎమ్మెల్యేకి 20 శాతం అదనపు పింఛను అందుతుంది. 80 ఏళ్లు దాటితే అది 30 శాతంగా ఉంటుంది

# సంపాదకీయం

## ఊపందుకొంటున్న స్వదేశీ ప్రచారం

శక్తివంతమైన, అభివృద్ధి చెందిన భారత్‌కు.. స్వయంసమృద్ధి చెందిన భారతదేశమే పునాది. రక్షణ, సాంకేతికత, ఇంధన, అంతరిక్షంతో పాటు తయారీ రంగాల్లో పురోగతి 2047 నాటికి మనల్ని అభివృద్ధి చెందిన భారత్‌గా నిలుపుతుంది'ఇటీవల 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలను నొక్కిచెబుతూ చేసిన వ్యాఖ్యలివి.యువత స్వదేశంలోనే జెట్ ఇంజిన్లు, సెమీకండక్టర్ చిప్స్, ఇతర సాంకేతిక ఉత్పత్తులను అభివృద్ధి చేయాలని కోరుతున్నా. తద్వారా మనం స్వయంసమృద్ధి సాధించగలం" అని అన్నారు.స్వయంసమృద్ధి అంటే, కేవలం దేశానికే పరిమితం కాదని.. ఇతర దేశాలతో పరస్పర సహకారం కొనసాగిస్తూ శక్తిసామర్థ్యాలను, స్వయంప్రతిపత్తిని పెంపొందించుకోవడమని కూడా అన్నారు.కార్లు, ఫోన్ల తయారీ నుంచి వస్త్రాలు, ఆహార భద్రత వరకూ భారత్ గత కొన్నేళ్లుగా అద్భుతమైన పురోగతి సాధించింది.అయితే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో గందరగోళ పరిస్థితులు, భారత్‌పై అమెరికా 50 శాతం సుంకాల విధింపు వంటి వాటి కారణంగా, 'స్వదేశీ' ప్రచారం ఊపందుకుంటోంది.వ్యవసాయం, మైనింగ్, ఇనుము, ఉక్కు, వాహనాల విడిభాగాలు, పారిశ్రామిక యంత్రాలు, ఫర్నిచర్, తోలు, పాదరక్షల తయారీ, దేశీయ రక్షణ రంగ ఉత్పత్తులు, ఐటీ, ఇతర డిజిటల్ సేవల రంగాల్లో భారత్ స్వావలంబన సాధించింది.కానీ, ఇంకా విదేశీ ముడి పదార్థాలు, టెక్నాలజీ, రీసర్చ్‌పై ఆధారపడిన అనేక రంగాలున్నాయి.మొబైల్ ఫోన్లు, అత్యాధునిక ఎలక్ట్రానిక్ పరికరాల తయారీకి అవసరమైన సెమీకండక్టర్ చిప్స్ వంటి హైటెక్ ముడి వస్తువులను భారత్ దిగుమతి చేసుకుంటోంది.అంతేకాకుండా.. చైనా సాంకేతిక నైపుణ్యం, సరసమైన ధరల కారణంగా భారత్ ఈ వస్తువుల కోసం చైనాపై ఎక్కువగా ఆధారపడుతోంది.ఈ సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ రంగంలో స్వావలంబన సాధించే దిశగా భారత్ ఇప్పటికే విధానపరమైన నిర్ణయాల విషయంలో చొరవ తీసుకుంది.మేక్ ఇన్ ఇండియా, ఇండియా సెమీకండక్టర్ మిషన్, ప్రొడక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ వంటి స్కీముల ద్వారా భారత్‌లో సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తికి అనువైన వాతావరణాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది.ముడి పదార్థాలు/వస్తువుల లభ్యత గురించి ఎలిస్టా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ సీఎండీ సాకేత్ గౌరవ్ మాట్లాడుతూ, "వేం స్మార్ట్ టీవీలను తయారుచేస్తాం. వాటిలో వినియోగించే ముఖ్యమైన విడిభాగాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. మా ఉత్పత్తులలో వినియోగించే అనేక భాగాలను ఇప్పటికీ దిగుమతి చేసుకుంటున్నాం. అవి భారత్‌లో తయారవడం లేదు" అని చెప్పారు.ఎలిస్టా కంపెనీ ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో రూ.250 కోట్లతో మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను ప్రారంభించింది."అలాగే భారతీయ బ్రాండ్లు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో ఒకటి ఏంటంటే.. ఇక్కడ తయారైన వస్తువులు నాణ్యత పరంగా బాగున్నప్పటికీ, మన వినియోగదారులు విదేశీ బ్రాండ్లనే ఇష్టపడతారు" అని సాకేత్ గౌరవ్ అన్నారు.అయితే, రానున్న ఐదేళ్లలో సెమీకండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ స్వయంసమృద్ధి సాధిస్తుందని కూడా ఆయన అన్నారు."ఐదు నుంచి ఆరేళ్లలో ముఖ్యమైన విడిభాగాలను ఇక్కడే తయారు చేయగలమని ఆశిస్తున్నా. ప్రస్తుతం, అందుకు అవసరమైన టెక్నాలజీ, ప్రాసెస్ చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేవు" అని సాకేత్ గౌరవ్ చెప్పారు."భారత్‌లో తయారైన ఉత్పత్తులు విదేశీ బ్రాండ్ల కంటే తక్కువ ధరకే లభిస్తాయి. కానీ, వినియోగదారులు విదేశీ బ్రాండ్లనే ఇష్టపడుతున్నారు."ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల నుంచి టర్బైన్ల వరకు, పర్మినెంట్ మాగ్నెట్స్, లైటింగ్, రాడార్ వ్యవస్థలు, ఎలక్ట్రానిక్ యుద్ధ పరికరాలు, అనేక ఇతర రోజువారీ నిత్యవసరాలతో సహా అనేక ఉత్పత్తుల తయారీకి అవసరమైన రేర్ ఎర్త్ మెటీరియల్స్ కోసం భారత్ దిగుమతులపైనే ఆధారపడుతోంది.భారత్ తనకు అవసరమైన రేర్ ఎర్త్ మెటీరియల్స్‌లో దాదాపు 99 శాతం దిగుమతి చేసుకుంటోంది. అందుకు చైనాపైనే ఎక్కువగా ఆధారపడి ఉంది.భారత్‌లో రేర్ ఎర్త్ మెటీరియల్స్‌ను రీసైక్లింగ్ చేసే అతిపెద్ద కంపెనీల్లో ఒకటైన అటెరో సీఈవో, కంపెనీ సహ వ్యవస్థాపకులు నితిన్ గుప్తా మాట్లాడుతూ, "భారత్ ప్రస్తుతం 99 శాతం రేర్ ఎర్త్ మెటీరియల్స్‌ను దిగుమతి చేసుకుంటోంది. కానీ, ఈ పరిశ్రమ పురోగతికి అనువైన వ్యవస్థను అభివృద్ధి చేసినట్లయితే.. భారత్ 70 శాతం అవసరాలను రీసైక్లింగ్ ద్వారా తీర్చుకోవచ్చు" అని అన్నారు.అటెరో కంపెనీ ఇటీవల తన సామర్థ్యాన్ని 300 టన్నుల నుంచి 30 వేల టన్నులకు పెంచుకుంది."చాలా ముఖ్యమైన ఉత్పత్తుల తయారీలో రేర్ ఎర్త్ మెటీరియల్స్ చాలా కీలకం. భారత్ ఈ విషయంలో స్వయంసమృద్ధి సాధించే దిశగా చర్యలు చేపట్టాల్సి ఉంది. భారత్‌లోనూ రేర్ ఎర్త్ మెటీరియల్స్ నిల్వలు ఉన్నాయి, కానీ ప్రస్తుతం వాటి మైనింగ్ జరగడం లేదు. ప్రపంచంలోని మొత్తం రేర్ ఎర్త్ మెటీరియల్స్‌లో 99 శాతం చైనా నుంచే వస్తున్నాయి, ఈ విషయంలో భారత్ ఇప్పటివరకూ పెద్దగా చేసిందేమీ లేదు" అని నితిన్ గుప్తా అన్నారు."రీసైక్లింగ్ హబ్‌గా మారడం ద్వారా భారత్ తన అవసరాలను తీర్చుకునే దిశగా ముందుకెళ్లొచ్చు. మనం మార్కెట్‌లో పోటాపోటీ ధరకు రీసైకిల్ చేయగలం, కానీ అది భారీ స్థాయిలో జరగాల్సిన అవసరముంది."అయితే, కేవలం రీసైక్లింగ్ ద్వారానే భారత్ అవసరాలు తీరతాయా? అనేదే ఇక్కడి ప్రశ్న.విషయంలో నితిన్ గుప్తా ఆశావహంగానే ఉన్నారు..2025 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో, భారత్ 9.74 లక్షల టన్నుల డీఏపీ (డైఅమ్మోనియం ఫాస్ఫేట్)ను దిగుమతి చేసుకుంది. గత ఆర్థిక సంవత్సరంలో డీఏపీ మొత్తం దిగుమతులు దాదాపు 45.7 లక్షల టన్నులు. యూరియా దాదాపు 56 లక్షల టన్నులు. ఎరువుల తయారీలో ఇది చాలా కీలకం.దేశీయంగా అవసరమైన ఖనిజాల కొరతతో పాటు అభివృద్ధి చెందిన మైనింగ్, ప్రాసెసింగ్ వ్యవస్థ లేకపోవడం.

# నేడు ఆదోని లో వినాయక నిమజ్జనం

**ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలి**
**1000 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు**
**జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించాలి**



కర్నూలు, ఆగస్టు 30(శ్రీచక్ర): ఆదోనిలో 448 , కోడుమూరు, గూడురులలో 97 వినాయక విగ్రహాల నిమజ్జనం జరగనున్న సంధర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భారీ బందోబస్తుతో భద్రతా చర్యలు చేపట్టిందని , ప్రశాంత వాతవరణంలో శాంతియుతంగా నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం తెలిపారు. బందోబస్తు విధులలో ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 5 మంది డిఎస్పీలు, 40 మంది సిఐలు మరియు ఆర్ ఐలు , 60 మంది ఎస్సైలు, 122 మంది ఎఎస్సై మరియు హెడ్ కానిస్టేబుల్స్ , 264 మంది పోలీసు కానిస్టేబుల్స్, 20 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సు , 79 మంది స్పెషల్ పార్టీ పోలీసులు, 201 మంది హోంగార్డులు మరియు రూఫ్ పార్టీ, మొబైల్ పార్టీ పోలీసులను భారీ సంఖ్యలో మోహరింప చేశామన్నారు. ఎవరికీ అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిమజ్జన ప్రక్రియ సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ గారు జిల్లా ప్రజలకు , గణేష్ ఉత్సవ విగ్రహా నిర్వహకులకు ఈ క్రింది సూచనలు, సలహాలు తెలియజేశారు. విగ్రహాల నిర్వహకులు సమయపాలన పాటిస్తూ విగ్రహాల ఊరేగింపుకు అవసరమైన వాహనాలను, క్రేన్ల ను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విగ్రహాల ఊరేగింపు వాహనాలపై చిన్నపిల్లలు ఉండకుండా ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో పిల్లలు, మహిళలు, వృద్దులను దూరంగా ఉంచాలన్నారు. ఊరేగింపులో వినాయక విగ్రహాలు తరలించే సమయంలో కరెంటు తీగలు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతరుల మనోభావాలను గౌరవించాలన్నారు. నిబంధనలకు ఎవరు విరుద్ధంగా ప్రవర్తించరాదన్నారు. అల్లరి మూకల పై గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. బాంబు డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ బృందాలతో విస్తృత తనిఖీలు చేస్తున్నామన్నారు. అనుమానిత వస్తువులు గాని, వ్యక్తులు గాని తారసపడితే డయల్ 100 లేదా డయల్ 112 కు గాని, స్థానిక పోలీసులకు గాని ప్రజలు సమాచారం అందించాలన్నారు. జిల్లా ప్రజలు, మతపెద్దలు, రాజకీయ పార్టీలు, యువత , మిడియా నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు సహాయ సహాకారాలు అందించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

# "డ్రగ్స్ వద్దు బ్రో" అనే పోస్టర్లు ఆవిష్కరణ చేసిన.... ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ

**డ్రగ్స్ సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ 1972 నెంబరుకు తెలియజేయండి**
**ప్రజలు, యువత ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 కు తెలిజేయండి**





కర్నూలు, ఆగస్టు 30(శ్రీచక్ర): డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని, సమిష్టి కృషితో డ్రగ్స్ ను పారద్రోలుదామని, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ పిలుపునిచ్చారు. శనివారం కర్నూల్ , దూపాడు దగ్గర ఉన్న అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈగల్ ఐజి గారు ముఖ్య అతిథిగా పాల్గొని " డ్రగ్స్ వద్దు బ్రో " అనే కార్యక్రమం పై అవగాహన చేశారు. ఈసందర్భంగా ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ గారు మాట్లాడుతూ డ్రగ్స్ వద్దు బ్రో అనే పేరుతో పోస్టర్స్ ను విడుదల చేయడం జరిగిందన్నారు.ఈ పోస్టర్స్ ఆవిష్కణలో "డ్రగ్స్ మిమ్మల్నే కాదు, మీ కుటుంబాలని నాశనం చేస్తుంది", "బాల్యాన్ని బలి తీసుకుంటున్న డ్రగ్స్ మత్తులో పిల్లల పై అఘాయిత్యాలు ", "డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కొంటున్న విద్యార్థులు " అనే పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. యువత తప్పు ద్రోవ పడకూడదన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. ప్రజల జీవితాలు, ఆరోగ్యాలతో చెలగాటమాడే డ్రగ్స్, గంజాయిను సమిష్టిగా నిరోధించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్, గంజాయిని కట్టడి చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఈగల్ పేరుతో యాంటీ డ్రగ్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసిందన్నారు. ఎక్కడైనా గంజాయి సాగు, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం, తదితరాల గురించి సమాచారం టోల్ ఫ్రీ నంబర్ 1972 కు అందించాలన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మరియు నంద్యాల జిల్లాలకు చెందిన అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ ఆర్. హనుమంత రావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ డ్రగ్స్ రమాదేవి , అశోక గ్రూప్స్ ఆఫ్ ఇన్ స్టిట్యూషన్స్ సి ఈ ఓ డా. హరికృష్ణ గారు, అశోక్ ఇంజనిరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ . నవీన్ గారు , ఈగల్ టీం పోలీసు అధికారులు , సిఐ ప్రసాద్, ఎస్సై సుజన్ కుమార్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# సంతవేలూరు ఎస్ టి కాలనీలో పౌర హక్కులపై అవగాహన




వరదయ్యపాలెం,ఆగస్టు 30(శ్రీచక్ర):వరదయ్యపాలెం మండలం, సంతవేలూరు ఎస్ టి కాలనీ ఎంపీపీ పాఠశాల ఆవరణలో పౌరహక్కులపై సర్పంచ్ నందయ్య,ఆర్ ఐ నల్లయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్ ఎస్టీ ప్రజలకు ఉన్న హక్కులు,భాద్యతలు పట్ల అవగాహనతో పాటుగా,వారికున్న సమస్యలు తెలుసుకోవడం,వాటిని పరిష్కరించడం కోసం ఈ సమావేశం జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆదేశాలతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఎస్ టి కాలనీ లోని,పారిశుద్ధ్యం,రోడ్లు దుస్థితి,తల్లికి వందనం లో తల్లి పేరు-బిడ్డ పేరు ఒకటే రావడం పట్ల పథకం అందలేదని,ఇంటి స్థలాలు,ఇంటి పట్టాలు,స్మశానం కొరకు,పలువురు వివిధ సమస్యలను సమావేశం ద్రుష్టికి తీసుకొచ్చారు.వీటన్నిటిని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కొఱకు కృషి చేస్తామని ఆర్ ఐ నల్లయ్య తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ సాయిబాబు మాట్లాడుతూ ఏదైనా అనుమానస్పద విషయాలు ఉంటే పోలీస్ శాఖా వారికి తెలియజేయాలని సూచించారు. ప్రతి మహిళ ఆర్థికంగా బలోపేతం కావడానికి నిర్ధిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని ఏపీఎం సీతారం సూచించారు. బాల్యవివాహాలను అరికట్టడం కొఱకు,అంగన్వాడీ,ఆరోగ్యశాఖా కు సంబందించిన విషయాలు ప్రజలు ద్రుష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ మోహన్,పీసీ కిరణ్,డీలర్ సునీత,సీసీ హనుమంత్ సంఘమిత్ర గోవర్ధన్,విఆర్ఏ ఆనందయ్య,గ్రామస్థులు పాల్గొన్నారు.

# సంచార,అర్ధసంచార జాతుల విముక్త దినోత్సవంలో చంద్రప్ప



శ్రీకాళహాస్తి, ఆగస్టు 30(శ్రీచక్ర):భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆగస్టు 30న (శనివారం) విజయవాడలోని ది వెన్యూ ఫంక్షన్ హాల్ ఆవరణలో స్ఫూర్తి పేరిట సంచార, అర్ధసంచార జాతుల విముక్త దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు,సమన్వయ కమిటీ సభ్యులు చంద్రప్ప హాజరయ్యారు. ఓబీసీ జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్, బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్,ఆంధ్రప్రదేశ్ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు రొంగలి గోపి శ్రీనివాస్ నాయకత్వాన నిర్వహించిన ఈ సభలో ఎమ్మెల్యేలు,ఎంపీలు,ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సంచార,అర్ధసంచార జాతుల చరిత్రాత్మక పోరాటం,బ్రిటిష్ ప్రభుత్వం విధించిన క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ వల్ల ఎదుర్కొన్న అన్యాయాలు,స్వాతంత్ర్యం అనంతరం జరిగిన మార్పులు,ఇప్పటికీ ఉన్న సమస్యలు ఈ సభలో విస్తృతంగా చర్చించబడ్డాయి.ఈ వర్గాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు,భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు

# పాత్రికేయ గణపతిని దర్శించిన జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య

కర్నూలు, ఆగస్టు 30(శ్రీచక్ర): కర్నూలు కలెక్టరేట్ ప్రాంగణంలోని సమాచార శాఖ మీడియా పాయింట్ నందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు నిర్వహిస్తున్నటువంటి శేష నాగ గణపతిని కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య శనివారం సాయంత్రం దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా జెసి నవ్య మాట్లాడుతూ పాత్రికేయులు సమాచారాల సేకరణతో పాటు ఆధ్యాత్మికంగా గణనాథుని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు అలాగే పర్యావరణ హితాన్ని కోరుతూ మట్టి వినాయకుడిని స్థాపించి సమాజానికి మట్టి వినాయకుల ప్రాముఖ్యతను తెలియజేయడం అభినందనీయమన్నారు ఇలాగే ప్రతి సంవత్సరం ప్రజా సేవతో పాటు ఆధ్యాత్మిక సేవ చేస్తూ విలేకరుల ఐకమత్యాన్ని చాటి చెప్పాలని ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా అందరికీ కలగాలని కోరారు ఈ కార్యక్రమంలో పాత్రికేయ గణపతి ఉత్సవ కమిటీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మంజునాథ్ శ్రీనివాసులు,విద్యాసాగర్ రామకృష్ణ, ప్రసాద్, ఆసిఫ్, శ్రీనాథ్ అవినాష్ కిషోర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

# గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి మద్దతు ఇవ్వండి

**తెలకపల్లి రవిను కోరిన కేపియస్ అధినేత శ్రీహర్ష**




కర్నూలు, ఆగస్టు 39(శ్రీచక్ర): కర్నూలు జిల్లా ప్రజల చిరకాల స్వప్నం గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి కర్నూలు ప్రగతి సమితి చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలని ప్రముఖ విశ్లేషకులు, జర్నలిస్టు, మేధావులు తెలకపల్లి రవిను కేపియస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష కోరారు. శనివారం నగరానికి విచ్చేసిన తెలకపల్లి రవిను 19వ వార్డు యూటిఎఫ్ భవనంలో శ్రీహర్ష మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా వెనుకబాటుతనం, ఉపాధి అవకాశాలు, గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం తదితర సమస్యలను శ్రీహర్షరవికి వివరించి, తమ ప్రాంత అభివృద్ధికి మద్దతు కోరారు.

# పాత్రికేయ గణపతిని దర్శించిన జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య



కర్నూలు, ఆగస్టు 30(శ్రీచక్ర): కర్నూలు కలెక్టరేట్ ప్రాంగణంలోని సమాచార శాఖ మీడియా పాయింట్ నందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు నిర్వహిస్తున్నటువంటి శేష నాగ గణపతిని కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా జెసి నవ్య మాట్లాడుతూ పాత్రికేయులు సమాచారాల సేకరణతో పాటు ఆధ్యాత్మికంగా గణనాథుని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు అలాగే పర్యావరణ హితాన్ని కోరుతూ మట్టి వినాయకుడిని స్థాపించి సమాజానికి మట్టి వినాయకుల ప్రాముఖ్యతను తెలియజేయడం అభినందనీయమన్నారు ఇలాగే ప్రతి సంవత్సరం ప్రజా సేవతో పాటు ఆధ్యాత్మిక సేవ చేస్తూ విలేకరుల ఐకమత్యాన్ని చాటి చెప్పాలని ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలాఅందరికీకలగాలనికోరారు ఈ కార్యక్రమంలో పాత్రికేయ గణపతి ఉత్సవ కమిటీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మంజునాథ్ శ్రీనివాసులు,విద్యాసాగర్ రామకృష్ణ, ప్రసాద్, ఆసిఫ్, శ్రీనాథ్ అవినాష్ కిషోర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కనుపూరు ముత్యాలమ్మ దేవస్థానం చైర్మన్ కు వినాయక చిత్రపటం అందజేత,,,,,

**చిల్లకూరు దశరధరామిరెడ్డికి వినాయక చిత్రపటాన్ని అందజేస్తున్న ఇంగిలాల. రామ్మోహన్,ఇంగిలాల.రామయ్య,పిండి వెంకటకృష్ణయ్య,,,,**

కోట ఆగస్ఠు 30 (శ్రీ చక్ర): కోట మండలంలోని సిద్దవరం పంచాయతీలో స్థానిక టిడిపి నాయకులు వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయకుని బొమ్మను ఏర్పాటు చేయడం జరిగింది.అయితే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ కనుపూరు ముత్యాలమ్మ దేవస్థానం చైర్మన్ చిల్లకూరు దశరథ రామిరెడ్డి రావడం జరిగింది.అనంతరం చిల్లకూరు దశరథ రామిరెడ్డిని స్థానిక టిడిపి యువ నాయకులు ఇంగిలాల. రామ్మోహన్,పిండి వెంకట కృష్ణయ్య,ఇంగిలాల రామయ్య లు మర్యాదపూర్వకంగా ఆహ్వానించి వినాయక చిత్రపటాన్ని అందజేశారు. అదేవిధంగా వినాయక చవితి ఉత్సవాన్ని ఘనంగా జరపడంతో చిల్లకూరు. దశరథరామిరెడ్డి సిద్దవరం టిడిపి నాయకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సిద్దవరం టిడిపి నాయకులు నాగరాజు,స్థానిక గ్రామస్తులు ఉన్నారు.



## రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను త్వరగా నియమించుకోవాలి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




కర్నూలు ఆగస్టు 30 (శ్రీచక్ర): రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను త్వరగా నియమించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో త్వరలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ జరుగనుందని తెలిపారు.. బూత్ లెవెల్ ఆఫీసర్ ల నియామకాన్ని పూర్తి చేసి, ట్రైనింగ్ కూడా పూర్తి చేశామని, అదేవిధంగా రాజకీయ పార్టీలు కూడా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకొని శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అలాగే 1200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను హేతుబద్ధీకరించాలన్న ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో కొత్తగా 237 పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే 2203 పోలింగ్ స్టేషన్ లు ఉండగా, కొత్తగా ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాలను కలిపితే మొత్తం 2440 కేంద్రాలు అవుతాయన్నారు. క్రొత్తగా ప్రతిపాదించిన పోలింగ్ స్టేషన్ ల ఏర్పాటు, స్థాన మార్పు, నామకరణ మార్పు మొదలైన వాటికి సంబంధించి ఏవైనా సూచనలు ఉంటే, నేరుగా ఈరో లేదా జిల్లా ఎన్నికల అధికారికి ఇవ్వవలసిందిగా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల కు సూచించారు. సమావేశంలో డిఆర్ఓ వెంకటనారాయణమ్మ ,బహుజన సమాజ్ వాదీ పార్టీ డిస్టిక్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ తరపున ఎల్. వి. ప్రసాద్,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున బజారన్న, ఎన్నికలంవిభాగం సూపరిండెంట్ మురళి హాజరయ్యారు.

## పదవి వీరమణ పొందిన పోలీసులను సన్మానించిన ....కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, ఆగస్టు 30(శ్రీచక్ర): సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.ఈ సంధర్బంగా శనివారం పదవి వీరమణ పొందిన కర్నూలు పిసిఆర్ ఎస్సై పి. నిర్మల దేవి. ఏఆర్ ఎస్సై పి. బి . పురుషోత్తం లను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఏ ఆర్ డిఎస్పీ భాస్కర్ రావు , స్పెషల్ బ్రాంచ్ సిఐ కేశవ రెడ్డి, ఆర్ ఐ నారాయణ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

## గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, ఆగస్టు 30(శ్రీచక్ర): ఈ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం కర్నూలు సమాచార శాఖ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ గణపతిని జిల్లా కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణనాథుని ఆశీర్వాదంతో ప్రజలందరూ ఆరోగ్యంగా,ఆనందంగా, సుఖశాంతులతో ఉండాలని కోరారు.అదే విధంగా జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం పాత్రికేయ ఉత్సవ గణపతి సమితి సభ్యులు కలెక్టర్, ఏఓ శివరాముడులను సన్మానం చేశారు. జిల్లా కలెక్టర్ తో పాటు సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు కె.జయమ్మ, దేవకాంత్, వడ్డేమోహన్ పాత్రికేయ ఉత్సవ సమితి నాయకులు కె.హరినాథ రెడ్డి, మంజునాథ్ యాదవ్, రామకృష్ణ,వెంకట సుబ్బయ్య,శ్రీనివాసులు, శ్రీనాథ్ రెడ్డి,అవినాష్ శెట్టి, హరి కృష్ణ, మల్లికార్జున, గంగాధర్,ఇస్మాయిల్, ఆసిఫ్, రాఘవేంద్ర, మధు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



# విభాగాల మధ్య సమన్వయం అవసరం

### మున్సిపల్ షాపులకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





కర్నూలు, ఆగస్టు 30(శ్రీచక్ర): నగరంలో సమస్యల పరిష్కారానికి విభాగాల మధ్య సమన్వయం తప్పనిసరి అని, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను హెచ్చరించారు. శనివారం ఆయన పెద్ద మార్కెట్, వినాయక ఘాట్ వద్ద మున్సిపల్ దుకాణాలు, పరిసర ప్రాంతాలు, కింగ్ మార్కెట్ కమ్యూనిటీ హాల్, కిడ్స్ వరల్డ్ వద్ద డ్రైనేజీ కాలువ ఓవర్‌ఫ్లో సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లలో అవసరమైన మరమ్మత్తు పనులను ఇంజనీరింగ్, రెవెన్యూ విభాగాల అధికారులు సమన్వయంతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న షాపుల పరిస్థితిని రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తరచూ పర్యవేక్షించాలని సూచించారు. అలాగే, బహిరంగ ప్రదేశాల్లో పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత శానిటేషన్ ఇన్స్పెక్టర్లు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వీడి, ప్రజా సేవలో బాధ్యత, చిత్తశుద్ధి, నిబద్ధతతో వ్యవహరించాలని కమిషనర్ అధికారులను సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డా. విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, సిబ్బంది అనిల్, సుహైల్, రాజు, మన్సూర్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విద్యా విధానంకు అనుగుణంగా పాఠ్యప్రణాళికలు రూపొందించాలి

### - పాఠ్యప్రణాళికలు విద్యార్థులకు పోటీ పరీక్షలు, ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు సహాయపడాలి
### - ఇంచార్జి వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.ఎస్. షా వలి ఖాన్



కర్నూలు స్పోర్ట్స్, ఆగస్టు 30 (శ్రీచక్ర) : జాతీయ విద్యా విధానం 2020కు అనుగుణంగా వర్సిటీలో పాఠ్యప్రణాళికలు రూపొందించాలని ఇంచార్జి వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.ఎస్. షా వలి ఖాన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో హైబ్రిడ్ (ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్) విధానంలో కంబైండ్ బోర్డు ఆఫ్ స్టడీస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జి వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.ఎస్. షా వలి ఖాన్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానంను అనుసరిస్తూ యూజీసీ, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా వివిధ సబ్జెక్టుల్లో పాఠ్యప్రణాళికలను రూపొందిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి సబ్జెక్టు లో యుపిఎస్సీ, ఏపీపిఎస్సీ, యూజీసీ నెట్ సిలబస్ ను దృష్టిలో పెట్టుకొని రూపొందించడంతో విద్యార్థులకు బహుళ ప్రయోజనాలు ఉంటాయన్నారు. సిలబస్ విద్యార్థులకు జాబ్ మార్కెట్ లో డిమాండ్ ఉండటంతో పాటు స్వయం ఉపాధి కల్పనకు అవకాశం ఉండాలన్నారు. అలాగే యూనివర్సిటీ రూపొందించిన పాఠ్యప్రణాళికలను రాష్ట్ర ఉర్దూ అకాడమి సహకారంతో ఉర్దూ మాధ్యమంలో అనువాదించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. తద్వారా ఉర్దూ మాధ్యమంలో అనువాదం చేసిన పాఠ్యంశాలు మారు మూల ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. యూనివర్సిటీ రూపొందించే పాఠ్యప్రణాళికలో కోర్ సబ్జెక్టులు, స్కిల్ ఓరియెంటెడ్, ఓపెన్ ట్రాన్స్ డిసిప్లినరి, భారతీయ జ్ఞాన వ్యవస్థ, పరిశోధన మరియు స్టాటిస్టికల్ ఎనాలిసిస్, ప్రాజెక్టు వర్క్ ను సిలబస్ లో అమలు చేస్తున్నట్లు వీసీ పేర్కొన్నారు. పాఠ్యప్రణాళికలు విద్యార్థులకు పోటీ పరీక్షలు, ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు సహాయపడేల చర్యలు చేపట్టాలని వివిధ శాఖల బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్మెన్లు, సభ్యులు, సిబ్బందిని ఇంచార్జి వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.ఎస్. షా వలి ఖాన్ సూచించారు. ఈ సమావేశంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. లోకనాథ, వివిధ శాఖల బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్మెన్లు, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారతీయ ఔన్నత్యాన్ని చాటేవి పండుగలు

### ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు తితిదే డాక్టర్ మల్లు వేంకటరెడ్డి







తుగ్గలి, ఆగస్టు 39(శ్రీచక్ర) :సామాజిక స్పృహను పెంచి, నూతన ఉత్సాహాన్ని కలిగించే శక్తి పండుగలకు ఉందని, కులమతాలకతీతంగా ఏకంచేసేశక్తి పండుగలకు ఉన్నదని, అందుకే మనకు ఇన్ని పండుగలు, పర్వదినాలు వచ్చాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో గత ఐదురోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ముగింపు సందర్బంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి. రంగమ్మ, మాజీ మండలాధ్యక్షులు కొమ్ము వెంకటేశ్వర్లు, ధర్మ ప్రచారమండలి సభ్యులు ఎ. కోదండరాం,జి.దుర్గాప్రసాద్, అర్చకులు వీరయ్య, భజన మండలి సభ్యులు వెంకటపతి, జయన్న, కొమ్మెరి జయరాములు, రాగల సుబ్బన్న, నడిపి వెంకటేశ్, డీలర్ శ్రీనివాసులు, పి. నాగేశ్, వి. హరి, అంజనప్పతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కళాకారులకు అండగా టీజీవి కళాక్షేత్రం

### మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



కర్నూలు, ఆగస్టు 30(శ్రీచక్ర): కళలను ప్రదర్శించే ప్రతి కళాకారుడికి టీజీవి కళాక్షేత్రం అండగా ఉంటుందని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. శనివారం తెలుగు భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా, 24 గంటల పాటు ఏకధాటిగా సాగే ఏకపత్రాభినయ పోటీలను ఆయన టీజీవి కళాక్షేత్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్విరామ ఏకపాత్రుల పోటీలు ఏకధాటిగా 24 గంటలు నిర్వహించటం తెలుగు రంగస్థల చరిత్రలో టీజీవి కళాక్షేత్రం పేరు నిలిచిపోతుందని అన్నారు. ఇంతవరకు ఎక్కడ జరగని, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు కానున్న పోటీలను మన కళాక్షేత్రంలో నిర్వహించడం ఎంతో అభినందనీయమని టీజీ వెంకటేష్ అన్నారు. రోజురోజుకు ప్రాచీన కళల పట్ల ఆదరణ తగ్గుతుందని దీన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కళల ప్రదర్శనకు అవసరమైన అన్ని హంగులతో టీజీవి కళాక్షేత్రాన్ని తీర్చిదిద్దామని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు విద్యార్థి దశనుండే కలల పట్ల ఆసక్తి పెంచుకునేలా పాఠశాలల యాజమాన్యాలు కృషి చేయాలని టీజీ వెంకటేష్ కోరారు. కళాక్షేత్రం అభివృద్ధి చెందినప్పటినుంచి ఎన్నో అవార్డులు వస్తున్నాయని, ఇప్పుడు సరి కొత్తగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డు సాధించేందుకు కృషి చేస్తున్న ప్రతి కళాకారుడు అభినందనీయులని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్త బీవి రెడ్డి, మాంటిసోరి విద్యాసంస్థల అధినేత కేవీఎన్ రాజశేఖర్, రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి పుల్లయ్య, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఛైర్మన్ వెంకటాచారి, టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, దాసెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బిగ్ బాస్ బృందాన్ని అభినందించిన మాజీ ఎంపీ టీజీ వెంకటేష్

కర్నూలు, ఆగస్టు 30(శ్రీచక్ర): మాటీవీలో ప్రసారం అవుతున్న ప్రతిష్టాత్మక టెలివిజన్ షో బిగ్ బాస్ అగ్ని బాస్ కార్యక్రమంలో పాల్గొనే వారి జాబితాలో వేచి ఉన్న 13 మందిలో ఒకరైన నగరానికి చెందిన ప్రియా శెట్టిని నగరంలోని హోటల్ మౌర్య ఇన్ కాంప్లెక్స్ లో ఉన్న తన కార్యాలయంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అభినందించారు. ఈ సందర్భంగా బిగ్ బాస్ షోలో చోటు కోసం వేచి చూస్తున్న ప్రియా శెట్టి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్కు పుష్పగుచ్ఛం అందజేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మక టెలివిజన్ షో బిగ్ బాస్ లో నగరానికి చెందిన ప్రియా శెట్టి చోటు సాధించేలా ప్రతి ఒక్కరూ ఆమెకు ఓటు వేయాలని సూచించారు. కర్నూలు నగరానికి చెందిన ప్రియాశెట్టి ఇలాంటి ప్రతిష్టాత్మక టెలివిజన్ షోలో పాల్గొంటే కర్నూల్ ప్రాంతానికి మరింత పేరు వస్తుందని ఆయన వివరించారు. డాక్టర్ గా ఉన్నప్పటికీ ప్రియా శెట్టి బిగ్ బాస్ లాంటి ప్రతిష్టాత్మక షోలో పాల్గొనేందుకు ఆసక్తి చూపడం అభినందనీయమని చెప్పారు. ఇలాంటివారిని ప్రతి ఒక్కరూ ఓటు వేసి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం బిగ్ బాస్ షో లో పాల్గొనే వారి జాబితాలో ఉన్న ప్రియా శెట్టి మాట్లాడుతూ తనను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆశీర్వదించడం ఆనందంగా ఉందని తెలియజేశారు. బిగ్ బాస్ షోలో పాల్గొనేందుకు వేలమంది ప్రయత్నం చేశారని, కానీ అందులో ఎంపిక చేసిన 13 మందిలో తాను చోటు సాధించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. తాను తుది జాబితాలో చోటు సాధించాలంటే తనకు ప్రతి ఒక్కరు ఓటు వేసి మద్దతుగా నిలవాలని ఆమె సూచించారు. ఇందు కోసం తనకు ఎలా ఓటు వేయాలో ఆమె ప్రజలకు వివరించారు.



# ఆర్డీవో కార్యాలయంలో గుర్తింపు పొందిన పార్టీ నేతలతో ఆర్డీవో సమావేశం






రామచంద్రపురం, ఆగస్టు 30( శ్రీచక్ర)నియోజకవర్గంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ నేతలతో రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల సమావేశ నిర్వహించారు. ఈ మేరకు శనివారం ఓటర్ నమోదు అధికారి, రామచంద్రపురం అసెంబ్లీ నియోజక వర్గం రెవెన్యూ డివిజినల్ అధికారి దేవరకొండ అఖిల అధ్యక్షతన నియోజకవర్గం సహాయ ఓటర్ నమోదు అధికారి, మున్సిపల్ కమిషనర్ రాజు , కాజులూరు తహశీల్దార్ ఠాగూర్, రామచంద్రపురం,కె.గంగవరండిప్యూటీ తహశీల్దార్లు , ఆద్వర్యములో భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి,జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆదేశాలు మేరకు నియోజకవర్గ స్థాయిలోను గుర్తింపు పొందిన ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ఎన్నికలకు సంబంధించిన అంశాలు వారికి తెలియజేసి వారి నుండి సూచనలు , సలహాలు స్వీకరించారు . సమావేశమునకు, నియోజక వర్గంలో మండలముల వారీగా ఆన్ లైన్ లో వచ్చిన 06.01.2025 నుండి 30.08.2025 వరకు వచ్చిన ఫారం-6 ధరఖాస్తులు 364, ఫారం -7 దరఖాస్తులు ? 467, ఫారం -8 ధరఖాస్తులు ?663 లు మొత్తం 1494 క్లైమ్స్ వివరాలు, పెండింగ్ వివరములపై ప్రతినిధులకు వివరణ ఇచ్చి కాఫీలు అందజేసారు.సమావేశంలో బూత్ లెవెల్ ఏజెంట్లు ఆయా పిఎస్లలో క్లైమ్స్ ఫారం 6,7,8 ల వివరాలు తెలుసుకొని వాటిపై ఏమైనా అభ్యంతరములు ఉంటే వెంటనే బిఎల్ఓలకు తెలియపరచాలని తెలిపారు.నియోజకవర్గంలో ప్రతి పోలింగ్ కేంద్రము వద్ద బిఎల్ఓలు ల వద్ద, ఎఇఆర్ఓ కార్యాలయాల్లో తుది ఫోటో ఓటర్ల జాబితాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ తనిఖీ చేసుకొని ఓట్లు చేర్పులు, తొలగింపులు, సవరణలు కొరకు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.అలాగే కొత్తగా బూత్ లెవెల్ అధికారుల నియామకం జరిగినదని, ఎస్ఎస్ఆర్-2025 ప్రకారం మొత్తం ఓటర్లు 203193 ఉన్నారని, తెలియజేశారు.బిఎల్ఓలు ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణలు పై జరిగే విచారణ సమయములో బిఎల్ఓలు హాజరై వారి అభ్యంతరములు ఏమైనా ఉంటే తెలియజేయాలని కోరారు.నియోజక వర్గములో 18-19 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు కాకపోతే వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు.బిఎల్ఒలు అందరు ఆయా పోలింగ్ స్టేషన్ లో బూత్ లెవెల్ ఏజెంట్లతో సమన్వయ పరచుకొని క్లైమ్స్ విచారణ జరిపి ఆరోగ్య వంతమైన ఓటర్ల జాబితాలు తయారచేయడానికి కృషి చేయవలసినదిగా కోరారు. నియోజకవర్గంలో 1200 ఓటర్లు మించి ఎక్కువ ఉన్న పోలింగ్ స్టేషన్లు రామచంద్రాపురం అర్బన్ 4 , రామచంద్రాపురం రూరల్ 2, కాజులూరు 2 మొత్తం 8 పోలింగ్ కేంద్రాలను గుర్తించి నట్లు పేర్కొన్నారు.ఈ విషయం రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశంలో చర్చించారు. కాంగ్రెస్ ,భారతీయ జనతా పార్టి , తెలుగు దేశం, వై.ఎస్.ఆర్.సిపి , జనసేన పార్టి ప్రజా ప్రతినిధులు సమావేశానికి హాజరైయ్యారు.

## సీఐగా పదోన్నతి పొందిన వెంకటరమణ (గబ్బర్ సింగ్ ) కు ఘనంగా సన్మానం



కోట ఆగస్టు 30 (శ్రీ చక్ర): కోట : నూతనంగా ఎస్ ఐ నుండి సీఐ గా పదోన్నతి పొందిన వెంకటరమణ (గబ్బర్ సింగ్)ను పలువురు అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా పూలమాలలు,శాలువాలు కప్పి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా శనివారం సీఐ వెంకటరమణ కు నాయుడుపేట డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ స్టార్చ్ వద్ద ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారీ స్థాయిలో వెంకటరమణ(గబ్బర్ సింగ్)అభిమానులు,పలువురు ఉద్యోగస్తులు,నాయకులు కర్లపూడి రాంబాబు,ఎంబేటీ.మస్తాన్,శేట్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో అలరించిన వీణావాదన




శ్రీసిటీ,ఆగస్టు 30(శ్రీచక్ర):శ్రీసిటీ ఆధ్యాత్మిక,సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో శనివారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో పూజా కార్యక్రమాల అనంతరం భక్తిరసభరిత వీణా వాద్య కచేరి భక్తులను ఎంతగానో అలరించింది.ఆహ్లాదకరమైన ప్రకృతి ఒడిలో యువ కళాకారిణి వాకచర్ల సుష్మా తమ వీణా వాదనతో ఆలయ వాతావరణాన్ని ఆధ్యాత్మికానందంతో నింపింది.త్యాగరాజ కీర్తన "శ్రీ గణనాథం భజామ్యహం" (కనకాంగి రాగం) తో కచేరీ ప్రారంభించిన ఆమె,తరువాత అన్నమాచార్య కీర్తనలు "శ్రీమన్నారాయణ శ్రీమన్నారాయణ" (భౌలి రాగం), "ముద్దుగారే యశోద" (కురుంజి రాగం), "జగడపు చనవుల"(హిందోళ వసంతం), ''అదివో అల్లదివో'' (మధ్యమావతి) లను మధురంగా,రాగతాళాల సమన్వయంతో వీణవాదన చేసి శ్రోతలను ఆకట్టుకున్నారు.సుష్మను ప్రతిభను అభినందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి,శ్రీవాణి వేదికగా స్థానిక యువ కళాకారుల ప్రతిభను ప్రోత్సహిస్తూ ఆధ్యాత్మిక ? సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అమెరికా డెట్రాయిట్ కు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త భరత్ రెడ్డి శ్రీమతి సుష్మను అభినందిస్తూ జ్ఞాపికను బహుకరించి సత్కరించారు.పాలేటి హేమ లక్ష్మి నుంచి మొదట శిక్షణ పొందిన శ్రీమతి సుష్మ తరువాత శ్రీమతి డిఎస్ ఝాన్సీ మార్గదర్శకత్వంలో సూళ్లూరుపేటలోని ఎంజిఆర్ సంగీత పాఠశాలలో కొనసాగించారు.ఈ కార్యక్రమానికి శ్రీసిటీ పరిసర గ్రామాల నుంచి కూడా భక్తులు హాజరై, సంగీతానుభూతితో పాటు స్వామివారి కృపకు పాత్రులైనారు.భక్తులకు తీర్థప్రసాదం,అన్నప్రసాదం పంపిణీ చేశారు.శ్రీసిటీ పిఆర్ఓ బాలాజీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## ప్రతి విద్యార్థి హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి

కోట ఆగస్టు 30 (శ్రీ చక్ర ): కోట : ప్రతి విద్యార్థి వ్యక్తిగతంగా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తాహాసిల్దార్ కటారి.జయ జయ రావు అన్నారు.ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం నందు పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక తాహాసిల్దార్ కే.జే జే రావు హాజరయ్యారు.అనంతరం తహసీల్దార్ విద్యార్థినిలతో మాట్లాడుతూ దైనందిక జీవితంలో చట్టాలపై అవగాహన కలిగి నడుచుకోవాలన్నారు.ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి విషయం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థినిలు అందరూ కలిసికట్టుగా క్రమశిక్షణాయుతంగా మెలగాలన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకునిరావాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరికి స్వేచ్ఛగా, సమానత్వంగా జీవించే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మల్లికార్జునరావు,వ్యవసాయ అధికారి సుచేంద్రా ప్రసాద్,సిడిపిఓ ముని కుమారి, సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం వార్డెన్ టి.ఉషారాణి,అంగన్వాడి సూపర్వైజర్ కృష్ణమ్మ,ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ అబ్దుల్లా,చిట్టేడు వైద్యాధికారి నాగరాజు,హాస్టల్ విద్యార్థునిలు ఉన్నారు




# వివేకా హత్య కేసు, సుగాలి ప్రీతి...

## కేసులను ఛేధించడం ఎలా

విజయవాడ, ఆగస్టు 30, ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా వాటికి ప్రాణం వచ్చినట్లు అయ్యింది. ముఖ్యంగా అమరావతికి ఊపిరి పోసింది కూటమి ప్రభుత్వం. అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించగలిగింది. అయితే రాష్ట్రంలో సంచలనంగా మారిన వివేకానంద రెడ్డి హత్య కేసు, సుగాలి ప్రీతి హత్య కేసులు కూడా త్వరగా ఛేదించి నిందితులకు శిక్షపడేలా కూటమి ప్రభుత్వం చేస్తుందన్న నమ్మకం కలిగింది. కానీ ఏడాదిన్నర అవుతున్న ఈ రెండు కేసులు కనీస స్థాయిలో కూడా ముందుకు కదలకపోవడం ఇబ్బందికరంగా మారింది. ఈ రెండు కేసులను వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగార్చిందన్న ఆరోపణలు, అనుమానాలు ఉన్నాయి. కానీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూటమి వీటినే లేవనెత్తింది. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రెండు కేసులను తేల్చేస్తామని ప్రకటనలు చేశారు. అందుకే టిడిపి మెడకు వివేకానంద రెడ్డి హత్య కేసు.. జనసేన మేడకు సుగాలి ప్రీతి కేసు చుట్టుకున్నాయి. వాటిని తేల్చకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు ఆ రెండు పార్టీలు మూల్యం చెల్లించుకోవడం తప్పదువైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు సంచలనంగా మారింది. గుండెపోటు, నారా సుర రక్త చరిత్ర, సిబిఐ అంటూ రకరకాలుగా వైసిపి దారులు మళ్లించింది. కానీ ఆ గొడ్డలి వేటు రక్తపు మరకలు మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు చూపించాయి. ఈ హత్య ఆరోపణలన్నీ వైఎస్ కుటుంబ సభ్యులు చుట్టే తిరిగాయి. అవినాష్ రెడ్డి నేరస్తుడు అంటూ వివేక కుమార్తె సునీత, జగన్ సోదరి షర్మిల టార్గెట్ చేశారు. అందుకు తగ్గ ప్రాథమిక ఆధారాలను కూడా బయటపెట్టారు. అయినా సరే వైసీపీ హయాంలో కేసు విచారణ అడుగు ముందుకు పడలేదు. అవినాష్ రెడ్డి చుట్టూ జగన్ వలయంగా ఏర్పడి కాపాడగలిగారు అన్నది బహిరంగ రహస్యం.వివేకా కేసులో సునీతకు న్యాయం జరగాలి.. హూ కిల్డ్ బాబాయ్ అన్న ప్రశ్నకు జవాబు చెప్పాలి అంటూ గత ఐదేళ్లలో తెలుగుదేశం పార్టీ భారీ స్లోగన్ ఇచ్చింది. జగన్మోహన్ రెడ్డితో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు ఎక్కు పెట్టింది. దోషులకు కొమ్ముకాస్తున్నారంటూ జగన్ పై నేరుగా టిడిపి కార్యకర్తల నుంచి నేతల వరకు విమర్శలు చేస్తూనే వచ్చారు. కానీ కొత్త ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర సమీపిస్తుంది. ఇంకా వివేకా కేసు విషయంలో అసలు వాస్తవాలు బయటకు రావడం లేదు. సునీత ఆరోపిస్తున్న వ్యక్తులు ధైర్యంగా తిరగ గలుగుతున్నారు. వివేకా కుమార్తె సునీత పోరాటానికి ఫలితం దక్కలేదు. కానీ వైసీపీ హయాంలో సునీతతో పాటు ఆమె భర్తపై పెట్టిన కేసులను మాత్రం కోర్టు కొట్టి వేయడం ఉపశమనం. అంతకుమించి ఈ కేసు ముందుకు సాగలేదు. అధికారుల సైతం ఈ కేసు విచారణ పూర్తయిందని కోర్టుకు నివేదించారు. ఈ మొత్తం ఎపిసోడ్లో ఇంకా గందరగోళం నడుస్తోంది.ఇదిలా ఉంటే సుగాలి ప్రీతికేసు జనసేన మేడకు చుట్టుకుంది. 14 సంవత్సరాల గిరిజన బాలికను దారుణంగా హత్య చేశారు. చేయకూడని పని చేసి మట్టుపెట్టారు. ఈ కేసు ఏపీలో సంచలనంగా మారింది. అయితే ఈ కేసు మూలాలను, సాక్షాలను వైసిపి ప్రభుత్వం తుడిచేసింది అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు పవన్ కళ్యాణ్. సుగాలి ప్రీతి హత్యకు గాను ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని.. వారి పోరాటాలకు ఫలితం దక్కాలి అంటూ నాడు వైసిపి ప్రభుత్వ హయాంలో పవన్ హీరో చిత పోరాటం చేశారు. దీంతో ఈ కేసు బాధ్యత జనసేనపై పడింది. కూటమిలో కీలక భాగస్వామిగా ఉండడంతో ఇప్పుడు పవన్ ఈ కేసును తేల్చాల్సి వస్తోంది. సుగాలి తల్లి నేరుగా పవన్ పై ఇప్పుడు విమర్శలు చేయడంతో ఆయన స్పందించాల్సి వచ్చింది. జనసేన పోరాట ఫలితం మూలంగానే ఆ కుటుంబానికి న్యాయం జరిగిందని.. కానీ సుగాలి ప్రీతి కేసు లో నిందితులకు శిక్ష పడితేనే అసలు న్యాయం జరిగినట్టని పవన్ కళ్యాణ్ చెప్పారు. అయితే ఈ రెండు కేసులను టిడిపి కూటమి తేలిగ్గా తీసుకుంటే మాత్రం ఇబ్బందికరమే. ఈ రెండు కేసులలో అసలు దోషులు ఎవరు? అనేది నిరూపించ లేకపోతే టిడిపి కూటమికి ఇబ్బందికరమే. నిరూపించగలిగితే మాత్రం వైసీపీ అరాచకానికి ఫుల్ స్టాప్ పెట్టిన వాళ్ళు అవుతారు.

# యూరియా కోసం బీఆర్ఎస్ యుద్ధభేరి..

## అసెంబ్లీ, సెక్రటేరియట్ దగ్గర ఆందోళనలు



హైదరాబాద్ : రాష్ట్రంలో నెలకొన్న యూరియా సంక్షోభం, రైతుల కష్టాలపై చర్చ జరపకుండా, తమకు అనుకూలమైన ఒకటి రెండు అంశాలపైనే మాట్లాడి సభను ముగించడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రజల కష్టాలు, రైతుల సమస్యలపై చర్చించడానికి కనీసం 15 రోజుల పాటు లేదంటే అంతకంటే ఎక్కువ రోజులు అసెంబ్లీ నిర్వహించినా చర్చలో పాల్గొనడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై చర్చ జరిగితే తమ అసమర్థత, అంతులేని నిర్లక్ష్యం బయటపడుతున్న భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకుంటుందని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల తొలిరోజు గన్పార్క్ దగ్గర యూరియా కోసం బీఆర్ఎస్ చేసిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్, వ్యవసాయ సంక్షోభం నుంచి మొదలుకొని, ఆరు గ్యారెంటీల వైఫల్యం, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వరకు ఏ అంశంపైనైనా చర్చకు మేము సిద్ధం. ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా, అన్నింటికీ సరైన సమాధానం చెబుతాం," అని ఆయన స్పష్టం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఏ ఒక్క రోజూ ఎరువుల కొరత కాని, రైతులు లైన్లలో నిలబడాల్సిన దుస్థితి తలెత్తలేదన్నారు. కాని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులు తమ చెప్పులు, ఆధార్ కార్డులను లైన్లలో పెట్టాల్సిన దౌర్భాగ్య పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు.పండుగ రోజు కూడా రైతులు వర్షంలో తడుస్తూ ఎరువుల కోసం పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఎందుకు దాపురించిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 600 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్న కేటీఆర్, 75 లక్షల మంది రైతులు అవస్థల్లో ఉన్నారన్నారు. పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాలతో ప్రజలకు కలుగుతున్న ఇబ్బందుల గురించి గానీ సుదీర్ఘంగా చర్చించే అవకాశం అసెంబ్లీలో ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో తీవ్రమవుతున్న వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలన్నారు.అసెంబ్లీ సమావేశాల్లో తమకు మాట్లాడే అవకాశం ఇస్తే వ్యవసాయ విస్తీర్ణాన్ని పెంచడంతో పాటు వ్యవసాయ సంక్షేమానికి కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా తాము స్పష్టమైన సమాధానం చెబుతామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై వేసింది పీసీ ఘోష్ కమిషన్ కాదన్న కేటీఆర్, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న 'పీసీసీ ఘోష్ కమిషన్ అని ఎద్దేశా చేశారు. ఇక అసమ్మతి ఎమ్మెల్యేల అంశంలో స్పీకర్ తీసుకునే నిర్ణయం కోసం వేచి చూస్తున్నామన్నారు.అంతకుముందు రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర యూరియా సంక్షోభం, రైతుల గోసపై భారత రాష్ట్ర సమితి సమరశంఖం పూరించింది. అసెంబ్లీ సమావేశాల తొలిరోజే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ శాసనసభ లోపల, వెలుపల ఆందోళనలతో హోరెత్తించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్పార్క్ వద్ద ఖాళీ యూరియా బస్తాలతో వినూత్న నిరసన తెలిపారు. అనంతరం వ్యవసాయ కమిషనరేట్‌ను ముట్టడించి, ధర్నాకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు కేటీఆర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అరెస్టు చేసి నమీపా పోలీస్ స్టేషన్లకు తరలించారు.అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కేటీఆర్ నాయకత్వంలో గన్పార్క్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఖాళీ యూరియా బస్తాలను ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## 'వివాదాల త్వరితగతిన పరిష్కారానికి మెగా లోక్ అదాలత్'



మధిర, ఆగస్టు 30 : ప్రజల న్యాయ వివాదాలు త్వరగా పరిష్కారం కోసం మెగా లోక్ అదాలత్ ప్రధాన వేదికగా నిలుస్తుందని న్యాయమూర్తులు ఎన్.ప్రశాంతి, వేముల దీప్తి అన్నారు. శనివారం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో సెప్టెంబర్ 13వ తేదీన జరిగే మెగా లోక్ అదాలత్ ఏర్పాట్లపై మధిర సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మెగా లోక్ అదాలత్ విజయవంతంగా నిర్వహించాలన్నారు. పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్ అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు.అదేవిధంగా చిన్న చిన్న దొంగతనం కేసులు, క్షణికావేశంతో చిన్న కేసుల విషయంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి కేసుల రాజీకి ప్రయత్నం చేయాలన్నారు. ఈ సమావేశంలో ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ఎం.అబ్రహం, సిఐ డి.మధు, డి.రమేశ్, ఎస్ఐలు లక్ష్మి భార్గవి, రమేశ్, వెంకన్న, వెంకటేశ్, కృష్ణ, రామారావు, సి.జనార్ధన్ రెడ్డి, సాయి రామ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.పుల్లారావు, వాసంశెట్టి కొటేశ్వరరావు, రామరాజు, వి.మాధురి, తేజ పాల్గొన్నారు.

## అద్వాన్నంగా ఆదర్శ గ్రామం మార్లవాయి మెయిన్ రోడ్డు ..!

జైనూర్, ఆగస్టు 30 : జైనూర్ మండలంలోని మార్లవాయి గ్రామం అంటేనే తెలంగాణ రాష్ట్రంలో కాకుండా భారతదేశంలో పలుసార్లు ఆదర్శ గ్రామంగా అవార్డులు తీసుకున్న గ్రామం. అయితే ఈ గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు గత 20 రోజుల క్రితం మార్లవాయి గ్రామంలో పర్యటించినప్పటికి అక్కడున్న సమస్యల పరిష్కారానికి నేటికి నోచుకోవడం లేదు.అధ్వానంగా మారిన రోడ్ల వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల అధ్యక్షుడు మధురాజ్ మడావి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వర్షాలకు రోడ్లు దెబ్బతినడం, గుంతలు ఏర్పడటం, బురదమయం అవ్వడం వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం వల్లే రోడ్లు ఇలా అద్వాన్నంగా తయారవుతున్నాయని మధురాజ్ మడావి మండిపడ్డారు.

# ఆర్థిక ఇబ్బందులు తప్పవా...

విజయవాడ, ఆగస్టు 30, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సాధించాల్సిన నిధులు ఇప్పటికే తెచ్చేసుకున్నారు. తొలి ఏడాదిలోనే అవసరమైన నిధులకు సమీకరణకు కేంద్ర ప్రభుత్వం సహకరించింది. అయితే రానున్న కాలంలో చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనకు వెళ్లినా అనుకున్న స్థాయిలో నిధులు వచ్చే అవకాశాలు లేవన్నది ఉన్నతాధికారుల నుంచి అందుతున్న సమాచారం. ప్రస్తుత కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకత్వం ఫోకస్ అంతా బీహార్ పైనే ఉంది. బీహార్ లోనూ, వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడుపైన ఎక్కువ దృష్టి పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు మాత్రమే ప్రయోజనం చేకూర్చేలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ కు ఇప్పట్లో ఎన్నికలు లేకపోవడంతో పాటు ఇప్పటికే చంద్రబాబు అడిగినంత మేరకు ఆర్థిక సాయం చేయడమే కాకుండా అవసరమైన రుణ సదుపాయాన్ని కూడా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఇప్పుడు బీజేపీకి చంద్రబాబు ప్రయారిటీ కాదన్నది రాజకీయంగా వాస్తవం. చంద్రబాబు నాయుడు కూటమిలో ఉన్నందున ఆయన వల్ల ఇబ్బందులు తలెత్తవని కూడా బీజేపీ నేతలు భావిస్తున్నారు. అందుకే విశాఖ స్టీల్ ప్లాంట్ లోని 34 విభాగాల్లో ప్రయివేటీకరణకు సిద్ధమయిందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి. దీంతో పాటు పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన నిధుల విడుదలలో కూడా కేంద్ర ప్రభుత్వం ఇక పెద్దగా ఆసక్తి చూపదని చెబుతున్నారు. ఇప్పటికే చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం సహకారం ఉంటుందని భావించి సంక్షేమ పథకాలను గ్రౌండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో లక్షల కోట్లు అప్పులు చేశారు. ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి మించి అప్పులు చేశారన్న ఆరోపణలు కూడా విపక్ష వైసీపీ నేతలు చేస్తున్నారు. అదే సమయంలో ఇక ప్రతి నెల సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని. ఆంధ్రప్రదేశ్ లో ఆదాయం కంటే హామీలకు అవసరమైన నిధుల అవసరం ఎక్కువ కావడంతో ఇక రానున్న కాలంలో ఆర్థిక పరమైన ఇబ్బందులు తప్పవన్న కామెంట్స్ అధికారిక వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ఇటీవల ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో చంద్రబాబు సమావేశమయినప్పటికీ ఆశించిన స్పందన లేదని అంటున్నారు. మొత్తం మీద చంద్రబాబు నాయుడుకు రానున్న కాలం ఖజానాను నింపడం, వెల్ఫేర్ స్కీమ్స్ ను కొనసాగించడం కత్తిమీద సాము వంటిదేనన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# చెన్నై, హైదరాబాద్.., బెంగళూరు ఇక 2 అవర్స్...

విజయవాడ, ఆగస్టు 30,ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, హైదరాబాద్ మధ్య బుల్లెట్ రైళ్లు పరుగులు తీయనున్నాయి. హైదరాబాద్– చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ రైలు కారిడార్ నిర్మాణానికి సంబంధించిన ఎలైన్‌మెంట్‌కు ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ కారిడార్ అమరావతిని చేరుకుంటూ, సీఆర్డీయే మీదుగా వెళ్తుంది. ఇదే విధంగా, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల మీదుగా వెళ్లే హైదరాబాద్– బెంగళూరు హైస్పీడ్ రైలు కారిడార్ ఎలైన్‌మెంట్‌కూ ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ రెండు రైలు మార్గాల నిర్మాణంతో తెలుగు రాష్ట్రాల్లో ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది.మెట్రో నగరాల మధ్య బుల్లెట్ రైళ్లు నడిపేందుకు కేంద్ర ప్రభుత్వం హైస్పీడ్ కారిడార్లను నిర్మిస్తున్నది. ఈ ప్రాజెక్టులో భాగంగా, హైదరాబాద్–చెన్నై హైస్పీడ్ కారిడార్, హైదరాబాద్– బెంగళూరు కారిడార్లు ఏపీ మీదుగా వెళ్లాయి. ఈ రెండు కారిడార్లు ప్రారంభంలో హైదరాబాద్ నుంచి శంషాబాద్ వరకు 38.5 కిలోమీటర్ల వరకూ ఒకే మార్గంలో వెళ్లాయి. అనంతరం, చెన్నై, బెంగళూరు వైపుగా విడిపోయే వేర్వేరు మార్గాలుగా సాగుతాయి.హైదరాబాద్– చెన్నై హైస్పీడ్ కారిడార్ కోసం 839.5 కి.మీ, 749.5 కి.మీ, 744.57 కి.మీతో 3 ప్రతిపాదిత మార్గాలను పరిశీలించారు. వీటిలో అతి తక్కువ దూరమైన 744.5 కి.మీ. మార్గాన్ని ఎలైన్‌మెంట్‌కు ప్రాథమికంగా ఖరారు చేశారు. ఈ కారిడార్‌లో తెలంగాణలో 6, ఆంధ్రప్రదేశ్‌లో 8, తమిళనాడులో 1 స్టేషన్ నిర్మించనున్నారు. ఏపీలో ప్రతిపాదిత స్టేషన్లు అమరావతి, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, నాయుడుపేట, తడ ఉన్నాయి.ఈ

## అమరావతి నుంచి కొత్త లైన్లు

మార్గం హైదరాబాద్‌లో ప్రారంభమై అటు నుంచి శంషాబాద్, నార్కట్‌పల్లి, సూర్యాపేట, ఖమ్మం/కోదాడ మీదుగా అమరావతి ప్రాంతానికి చేరుకుని, అక్కడి నుంచి గుంటూరు వైపు సాగుతుంది. గుంటూరు తర్వాత చీరాల వైపు వెళ్లి, విజయవాడ – చెన్నై రైల్వే లైన్‌కు సమాంతరంగా చెన్నై వరకు వెళ్లేలా కారిడార్ నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులో అత్యధికంగా ఏపీలో 448.11 కి.మీ, తరువాత తెలంగాణలో 236.48 కి.మీ, తమిళనాడులో 59.98 కి.మీ మేర రైలు మార్గం ఉండనుంది.ఈ కారిడార్‌ను తిరుపతి మీదుగా మళ్లిస్తే ప్రయాణికులకు మరింత సౌలభ్యం కలుగుతుందని ప్రాథమికంగా చర్చ జరిగింది. గూడూరు నుంచి తిరుపతి మీదుగా మారిస్తే, కారిడార్ పొడవు అదనంగా 53.5 కి.మీ దూరం పెరుగుతుంది. ఈ మార్పుతో నాయుడుపేట, తడ స్టేషన్లు మార్గంలో ఉండకపోవచ్చు. మొత్తం హైస్పీడ్ ట్రాక్ నిర్మాణంలో డబుల్ ట్రాక్, లూప్‌లైన్లు, సైడింగ్స్ కలిపి మొత్తం 1,419.4 కి.మీ వరకు ట్రాక్ నిర్మించాల్సి ఉంటుంది.హైదరాబాద్–బెంగళూరు హైస్పీడ్ కారిడార్‌కు సంబంధించి మూడు ప్రతిపాదిత మార్గాలు 621.8 కి.మీ, 576.6 కి.మీ, 558.2 కి.మీలను పరిశీలించారు. వీటిలో 576.6 కి.మీ మార్గం అత్యుత్తమంగా భావించి ఎలైన్‌మెంట్‌కు ప్రాథమికంగా ఆమోదం లభించింది. ఈ మార్గం ప్రస్తుత హైదరాబాద్– బెంగళూరు హైవేకి చాలావరకు సమాంతరంగా ఉంటుంది. ఈ కారిడార్‌లో తెలంగాణలో 4, ఆంధ్రప్రదేశ్‌లో 6, కర్ణాటకలో 3 స్టేషన్లు నిర్మించనున్నారు. ఏపీలో ప్రతిపాదిత స్టేషన్లు కర్నూలు, డోన్, గుత్తి, అనంతపురం, దుద్దేబండ, హిందూపురం ఉన్నాయి. ఈ మార్గంలో తెలంగాణలో 218.5 కి.మీ, ఏపీలో 263.3 కి.మీ, కర్ణాటకలో 94.80 కి.మీ మేర రైలు మార్గం ఉంటుంది. డబుల్ లైన్, లూప్‌లైన్లు, సైడింగ్స్ కలిపి మొత్తం 1,363 కి.మీ మేర ట్రాక్ నిర్మించనున్నట్లు ఎలైన్‌మెంట్‌లో పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని పెనుకొండ సమీపంలో ఉన్న కియా పరిశ్రమ, అనుబంధ పరిశ్రమల నేపథ్యంలో దుద్దేబండ వద్ద ప్రత్యేకంగా స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉంది.హైదరాబాద్– అమరావతి– చెన్నై హై స్పీడ్ రైలు కారిడార్, హైదరాబాద్– బెంగళూరు మధ్య బుల్లెట్ రైళ్ల కారిడార్లు పూర్తవడంతో పాటు బెంగళూరు– చెన్నై మధ్య చేపట్టే బుల్లెట్ రైలు కనుక అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి అమరావతికి.. అమరావతి నుంచి చెన్నై, బెంగళూరు నగరాల మధ్య బుల్లెట్ రైళ్ల చతుర్భుజి ఏర్పాటు అవుతుంది. తద్వారా ఈ నగరాల మధ్య ప్రయాణం గంట నుంచి రెండు గంటల్లోనే పూర్తవుతుంది.

# విశాఖలో గూగుల్ డేటా సెంటర్

విశాఖపట్టణం, ఆగస్టు 30, ప్రముఖ దిగ్గజ సంస్థ గూగుల్ ఇప్పుడు వైజాగ్‌లోనూ అడుగుపెట్టనుంది. సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడితో 1 గిగావాట్ డేటా సెంటర్ విశాఖపట్నంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. అంతేనా.. ఆసియా ఖండంలోనే ఇది అతిపెద్ద హైపర్‌స్కేల్ డేటా సెంటర్ కానుంది. గూగుల్ సంస్థ అమెరికా వెలుపల ఏర్పాటు చేసే అతిపెద్ద కేంద్రానికి సైతం విశాఖ వేదిక కానుంది. ఈ మేరకు గూగుల్‌కు చెందిన ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్‌లో వెల్లడించింది. గూగుల్ ప్రతిపాదన గేమ్ ఛేంజర్ కానుంది. ప్రపంచానికి డిజిటల్ హబ్‌గా దేశానికి గుర్తింపు వస్తుందని జాతీయ పెట్టుబడుల ప్రోత్సాహక, సమన్వయ సంస్థ ఇన్వెస్ట్ ఇండియా తన ప్రకటనలో పేర్కొంది. ఇన్వెస్ట్ ఇండియా ప్రకటనలో ఇప్పుడు యావత్ ప్రపంచం ఫోకస్ ఏపీపై నిలిచింది. గూగుల్ క్లౌడ్, సెర్చ్, యూట్యూబ్, ఏఐ వర్క్‌ల పర్యావరణ వ్యవస్థ బలోపేతం చేసేందుకు ఈ డేటా సెంటర్ ఉపయోగపడనుంది. అంతేకాకుండా పరిశ్రమలు, స్టార్టప్‌లు, ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా ఏఐ సేవలను అందుబాటులోకి తీసుకురానుంది.విశాఖలో త్వరలో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్.. దేశానికి చెందిన మొత్తం డేటా నిల్వ చేయనుంది. దీనివల్ల ఉగ్రమూక చేతిలోకి విలువైన డేటా చేరే అవకాశం తప్పుతుంది. అంతర్జాతీయ బ్యాండ్‌విడ్త్‌ను పెంచేందుకు 3 సబ్ మెరైన్ కేబుల్స్‌కు సరిపడా ల్యాండింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసి డేటా సెంటర్‌ను అనుసంధానిస్తుంది. ముంబయిలో గూగుల్‌కు చెందిన పియరింగ్, క్యాచీ సర్వర్లు ఉన్నాయి. అక్కడి నుంచి సముద్ర మార్గంలో కేబుల్ తీసుకోవడం సులువు అవుతుంది. డార్క్ ఫైబర్ ద్వారా తక్కువ ఖర్చుతో తీసుకోవాలని ప్రణాళికలు వేస్తున్నారు. డేటా సెంటర్ కూలింగ్ కోసం పెద్దఎత్తున నీరు అవసరం అవుతుంది. అందుకే డేటా సెంటర్ ఏర్పాటు కోసం గూగుల్ విశాఖ సముద్ర తీరాన్ని ఎంపిక చేసుకుంది.పైగా ఐటీ రంగంలో రూ.2 కోట్ల పెట్టుబడి పెడితే ఒకరికి ఉపాధి లభిస్తుందని అంచనా. ఆ లెక్కన గూగుల్ సంస్థ పెట్టే సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడుల ఆధారంగా రాష్ట్రంలోని సుమారు 25 వేల మంది నిరుద్యోగులకు దశలవారీగా ప్రత్యక్ష ఉపాధి అవకాశం లభించనుంది. ఇక పరోక్షంగా మరో 50 వేల మందికి ఉపాధి లభించనుంది. అంతేకాకుండా డేటా సెంటర్ కోసం పునరుత్పాదక విద్యుత్‌ను వినియోగించాలని గూగుల్ నిర్ణయించింది. ఆ విద్యుత్ ప్రాజెక్టుల కోసం సుమారు రూ.20 వేల కోట్లు గూగుల్ ఖర్చు చేయనుంది. సముద్ర తీరం వెంట చిన్న హైడ్రో ప్రాజెక్టులు ఏర్పాటు చేసి, వాటి ద్వారా వచ్చే విద్యుత్‌ను గూగుల్ వినియోగించుకోనుంది.

# వైసీపీ ఉక్కు రాజకీయం



విశాఖపట్టణం, ఆగస్టు 30, ఏ రాష్ట్రంలోనైనా సరే ప్రతిపక్షాలు బలపడేది ప్రజా ఉద్యమాల ద్వారానే. ఇది చాలాసార్లు రుజువైన విషయం. ఏపీలో 2024 తర్వాత విపక్షాలకు కలిసివచ్చిన అలాంటి అంశాలు చాలా తక్కువ. చేసిన కొద్దిపాటి ఉద్యమాలు నిరసనలు రాష్ట్రం మొత్తాన్ని కదిలించే అంశాలు కావు. కొన్ని ముఖ్యమైన అంశాలు అలాంటివి దొరికినా వాటిని విపక్షాలు సరిగ్గా వాడుకోలేదనే చెప్పాలి. అలాంటి వాటిలో రాయలసీమ మామిడి రైతుల ఆందోళన, నెల్లూరు జిల్లా కర్రేడులో భూములు కోల్పోతున్న గ్రామస్తుల నిరసన, పెరిగిపోయిన విద్యుత్ బిల్లుల అంశాల వంటివి ముఖ్యం. ఇలాంటి ముఖ్యమైన అంశాలపై ఇంతవరకు విపక్షాలు కలిసికట్టుగా ముందుకు దిగిన ఉద్యమాలు లేనే లేవు. పోనీ ప్రధాన విపక్షాలుగా భావించే పార్టీలు ఒంటరిగానన్నా ఇలాంటి ముఖ్యమైన విషయాల్లో ఉద్యమానికి దిగాయా అంటే అదీ లేదు. అలాంటి తరుణంలో ప్రధాన విపక్షం వైసీపీకి ఒక ముఖ్యమైన ఆయుధంలా మారే ఛాన్స్ " విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ " అంశం ద్వారా వస్తోంది.'ఆంధ్రుల హక్కు –విశాఖ ఉక్కు' నినాదంతో ఎంతోమంది బలిదానాలతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ఇప్పుడు ప్రైవేటుపరం కాబోతున్న సూచనలు బలంగా కనిపిస్తున్నాయి. ఒకపక్క స్టీల్ ప్లాంట్‌ని ఆదుకుంటామని చెబుతున్న కేంద్రం మరోవైపు "పెట్టుబడుల ఉపసంహరణకు సంబంధించి" గతంలో తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని చెబుతోంది. దీంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు కార్మికులలతోపాటు సగటు తెలుగువాడు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం అయిపోతుందన్న నమ్మకానికి దగ్గరవుతున్నారు. ప్రతి నెల వీఆర్ఎస్ తీసుకునే ఉద్యోగుల సంఖ్య పెరుగుతూ ఉండడంతో పాటు తాజాగా 32విభాగాలను ప్రైవేట్‌పరం చేశారంటూ వస్తున్న వార్తలు ఏళ్ల తరబడి ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్న స్టీల్ ప్లాంట్ కార్మికులు ఉద్యోగుల నమ్మకంపై దెబ్బకొడుతున్నాయి. అయితే ప్రైవేటు పరం కాకుండా స్టీల్ ప్లాంట్‌ను కాపాడుతామంటూ కూటమి నేతలు చేస్తున్న ప్రకటనలు ప్రజల్లో నమ్మకాన్ని కలిగించలేకపోతున్నాయి అనేది వాస్తవం అని వామపక్ష నేతలు చెప్తున్నారు. ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వారు చేస్తున్న పోరాటానికి బలం సరిపోవడం లేదు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఉద్యమించడానికి విపక్ష వైసిపికి ఇది అద్భుతమైన అవకాశమని ఎనలిస్టులు చెప్తున్నారు. వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్లు వారు చెప్పినట్టుగానే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రం నెమ్మదించింది. ప్రవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోకపోయినప్పటికీ దానిపై ముందుకు కూడా వెళ్లలేదు. కాబట్టి ఐదేళ్లు స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నాం అనే క్లయిమ్ వైసిపి నేతలు చేసుకుంటున్నారు. ఇప్పుడు దాన్ని ఆధారంగా చేసుకుని స్టీల్ ప్లాంట్ కార్మికులు ఉద్యోగులతో కలిసి ఉద్యమించే అవకాశం వైసీపీకి ఉంది. నిజంగా అలా చేస్తే ప్రజల్లో పార్టీ ఇమేజ్ కూడా పెరుగుతోంది. కానీ రాష్ట్రంలో తన ప్రత్యర్థులతో కలిసి ఉన్న బిజెపికి ఉప రాష్టపతి ఎన్నికల్లో కేంద్రంలో మద్దతిచ్చిన వింత పరిస్థితి వైసిపిది.చంద్రబాబు, పవన్ పై ఒంటికాలిపై లేచే జగన్మోహన్ రెడ్డి బీజేపీపై అంతే తీవ్రంగా ఈ అంశంపై పోరాడగల ధైర్యం చేస్తారా అనేది రాజకీయవర్గాల్లో చర్చగా మారింది. పోలవరం, అమరావతి, వైజాగ్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ ఈ మూడు ప్రస్తుతం ఆంధ్రుల సెంటిమెంట్‌తో ముడిపడి ఉన్నవి. అమరావతిపై వైసీపీ ఇప్పటికీ అస్పష్టమైన స్టాండ్ తోటే ఉంది . పోలవరం నిర్మాణాన్ని రివర్స్ టెండరింగ్ పేరుతో ఐదేళ్లు వెనక తీసుకుపోయిందంటూ టిడిపి పదే పదే ఆరోపణలు చేస్తున్నా దానికి సరైన కౌంటర్ వైసీపీ నుంచి రావడం లేదు. ఇక వారికి మిగిలింది వైజాగ్ స్టీల్ ప్లాంట్. కూటమి నేతల అస్పష్ట ప్రకటనల మధ్య స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం విపక్షాలు ఉద్యమిస్తే కచ్చితంగా ప్రజలు మద్దతు వారికి ఉంటుంది. మరి ఇలాంటి అవకాశాన్ని వైసిపి ఏ మాత్రం వాడుకుంటుందో చూడాలి అంటున్నారు ఎనలిస్ట్ లు.

# రామాయం పట్నం దిశ తిరిగినట్టే

ఒంగోలు, ఆగస్టు 30, దేశంలో ఇంధన డిమాండ్ అనూహ్యంగా పెరుగుతున్న నేపథ్యంలో, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ భారీ ప్రణాళికతో ముందుకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లోని రామాయపట్నం పోర్టు సమీపంలో ఒక అత్యాధునిక చమురు రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలని ఈ ప్రభుత్వ రంగ సంస్థ యోచిస్తోంది. దీనికి సంబంధించిన సాధ్యాసాధ్యాలను ప్రస్తుతం పరిశీలిస్తోంది.ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు దిగుమతి, వినియోగదారు దేశం మనదే. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా చమురు డిమాండ్ 2.5 మిలియన్ బ్యారెల్స్ పెరుగుతుందని అంచనా వేయగా, అందులో కేవలం భారత్‌లోనే రోజుకు 1 మిలియన్ బ్యారెల్స్ డిమాండ్ పెరగనుందని బీపీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ ఖన్నా సోమవారం జరిగిన సంస్థ వార్షిక వాటాదారుల సమావేశంలో తెలిపారు.ఈ భారీ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, దేశీయంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే వ్యూహంలో భాగంగానే బీపీసీఎల్ ఈ కొత్త ప్రాజెక్టును చేపడుతోంది. "భారత్ వృద్ధి సామర్థ్యాన్ని గుర్తించి, ఆంధ్రప్రదేశ్‌లోని రామాయపట్నం పోర్టు సమీపంలో కొత్త రిఫైనరీ–కమ్–పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలని బీపీసీఎల్ ఆలోచిస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రాజెక్ట్ పూర్వ కార్యకలాపాలు ఇప్పటికే కొనసాగుతున్నాయి" అని సంజయ్ ఖన్నా అన్నారు.ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక వివరాలు, సామర్థ్యాన్ని ఆయన వెల్లడించనప్పటికీ, గతంలో సంస్థ యాజమాన్యం ఇచ్చిన సమాచారం ప్రకారం... ఏటా 9 మిలియన్ టన్నుల సామర్థ్యం గల ఈ యూనిట్ నిర్మాణానికి సుమారు రూ.95,000 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఈ వ్యూహాత్మక పెట్టుబడి బీపీసీఎల్ పెట్రోకెమికల్ వ్యాపార సామర్థ్యాన్ని విస్తరించడంతో పాటు, భారతదేశాన్ని ప్రపంచ రిఫైనింగ్, పెట్రోకెమికల్ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని ఖన్నా వివరించారు.బీపీసీఎల్ రాబోయే 50 ఏళ్ల అవసరాలను తీర్చడానికి 'ప్రాజెక్ట్ ఆస్పైర్'ను చేపట్టింది. ఈ ప్రాజెక్టులో రిఫైనింగ్, మార్కెటింగ్, అప్‌స్ట్రీమ్ రంగాలను బలోపేతం చేయడంతో పాటు, పెట్రోకెమికల్స్, పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్, బయోఫ్యూయెల్స్, గ్యాస్ రంగాల్లోకి అడుగుపెట్టనుంది. "ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు, భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక సరికొత్త ఆలోచన" అని ఆయన పేర్కొన్నారు.50 ఏళ్ల క్రితం కేవలం 3.8 మిలియన్ టన్నుల ముడి చమురును పెట్రోల్, డీజిల్‌గా మార్చే ఒకే ఒక రిఫైనరీతో ప్రారంభమైన బీపీసీఎల్, ఇప్పుడు 40.5 మిలియన్ టన్నుల సామర్థ్యంతో మూడు రిఫైనరీలను కలిగి ఉంది. 50 ఏళ్ల క్రితం 3.6 మిలియన్ టన్నుల ఉత్పత్తులను విక్రయించిన సంస్థ, ఇప్పుడు 52.4 మిలియన్ టన్నులకు పైగా పెట్రోలియం ఉత్పత్తులను అందిస్తోంది. "అప్పట్లో మా టర్నోవర్ రూ.552 కోట్లు, లాభం రూ.1.7 కోట్లు. ఇప్పుడు టర్నోవర్ రూ.5 లక్షల కోట్లు దాటగా, లాభం రూ.13,275 కోట్లకు చేరింది" అని ఆయన తెలిపారు.2040 నాటికి నెట్ జీరో ఉద్గారాలు సాధించాలని బీపీసీఎల్ లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, 2035 నాటికి 10 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన పోర్ట్‌ఫోలియోను నిర్మించాలని యోచిస్తోంది. ప్రస్తుతం సోలార్, విండ్ ఎనర్జీ ప్రాజెక్టుల ద్వారా దాదాపు 155 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి చేస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 71 మెగావాట్ల సోలార్ ప్లాంట్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో 50 మెగావాట్ల రెండు విండ్ ఫారాల వంటి ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి.పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుల కోసం సింగపూర్‌కు చెందిన సెంబ్‌కార్ప్ గ్రీన్ హైడ్రోజన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తో బీపీసీఎల్ ఒక జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ రంగంలో, బీనా రిఫైనరీ వద్ద 5 మెగావాట్ల ఎలక్ట్రోలైజర్ యూనిట్‌ను ప్రారంభించింది. హైడ్రోజన్‌తో నడిచే బస్సులు, వీటీఓఎల్ విమానాల వంటి అత్యాధునిక ఆవిష్కరణలను కూడా సంస్థ అన్వేషిస్తోందని ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యేలకు పవన్ వార్నింగ్

## నివేదికలు ముందు పెట్టిన జనసేనాని

విశాఖపట్టణం, ఆగస్టు 30, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై అంతర్గత సర్వే చేయించినట్లు తెలిసింది. కొందరి ఎమ్మెల్యేలపై అవినీతి ఆరోపణలు రావడంతో ఈ సర్వేను నిర్వహించారు. విశాఖలో జరిగిన పార్టీ ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. వారి పనితీరును ఆయన వారి ముందుంచారు. అధికారంలోకి వచ్చి ఏడాది అయిన తర్వాత జనసేన పార్టీ ఎమ్మెల్యేల పెర్ ఫార్మెన్స్ ను అంచనా వేశారు. గత కొంతకాలంగా జనసేన ఎమ్మెల్యేలపై ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా కొన్ని విషయాల్లో అంటే మద్యం, ఇసుక వంటి విషయాల్లో తలదూర్చడంతో పాటు కొన్ని కాంట్రాక్టుల పనుల్లో ఎమ్మెల్యేలు చేతివాటం ప్రదర్శించడం వంటివి ఆయన దృష్టికి వచ్చాయి. దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. విశాఖలో మూడు రోజుల పాటు జరగనున్న పార్టీ విస్తృత స్థాయి సమావేశాల్లో మొదటి రోజున ఎమ్మెల్యేలతో విడివిడిగా సమావేశమై నియోజకవర్గాల్లో జరుగుతన్న అభివృద్ధి పనులను గురించి, సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు జనసేన క్యాడర్ తో ఎమ్మెల్యల సంబంధాల గురించి కూడా పవన్ కల్యాణ్ ప్రశ్నించినట్లు తెలిసింది. గత ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన ముఖ్య కార్యకర్తలు అసంతృప్తిగా ఉండటాన్ని గుర్తించిన పవన్ కల్యాణ్ వారిని దూరం చేసుకుంటే పార్టీతో పాటు వ్యక్తిగతంగా మీకే నష్టమని ముఖం మీదనే తేల్చి చెప్పారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యేకు దూకుడు తగ్గించుకోవాలని హితవు పలికినట్లు సమాచారం. మరొకవైపు తాను ఎమ్మెల్యేలకు ర్యాంకులు ఇస్తానని, ర్యాంకుల్లో దిగువ స్థాయి ఉన్న ఎమ్మెల్యేలు తమ పనితీరును మెరుగుపర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలగాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను సొంతం చేసుకునేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ఎమ్మెల్యేకు చెప్పినట్లు తెలిసింది. ఉత్తరాంధ్ర జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యేకు కూటమి నేతలను కూడా కలుపుకుని పోవాలని, గ్రూపులను కట్టవద్దని కొద్దిగా కటువుగానే హెచ్చరించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. తాను ప్రతి నియోజకవర్గంలో పర్యటిస్తానని, ఆ సమయానికి ఎమ్మెల్యేలు సెట్ కావాలని, లేకుంటే ఇబ్బందులు పడతారని వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది.

# మంచి మనిషి, సీనియర్ జర్నలిస్టు టీవీ9 స్టాఫ్ రిపోర్టర్ షేక్. ఫైరోజ్ పుట్టినరోజు వేడుకలు

ఒంగోలు, ప్రతినిధి. ఏపీఈజేఏ రాష్ట్ర అధ్యక్షులు షేక్. మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఒంగోలు లోని టీవి9 కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేకుని టీవీ9 స్టాఫ్ రిపోర్టర్ షేక్ ఫైరోజ్ కట్ చేయడం జరిగింది. అలాగే నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న టీవీ9 స్టాఫ్ రిపోర్టర్ షేక్ ఫైరోజ్ కి ఏపీఈజేఏ రాష్ట్ర అధ్యక్షులు షేక్. మహబూబ్ బాషాతో పాటు ఏపీఈజేఏ



ప్రకాశంజిల్లా అధ్యక్షులు ముల్లా మహబూబ్ బాషా, సీనియర్ జర్నలిస్టులు ఆనంద్ బాబు, షేక్ కాలేషావలి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీవీ9 స్టాఫ్ రిపోర్టర్ షేక్ ఫైరోజ్ కి ఏపీఈజేఏ రాష్ట్ర అధ్యక్షులు షేక్. మహబూబ్ బాషా శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.




# రాజస్థాన్ రాయల్స్‌కు బిగ్ షాక్.. హెడ్‌కోచ్‌గా వైదొలిగిన ద్రవిడ్..!

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్ ముందు రాజస్థాన్ రాయల్స్‌కు బిగ్ షాక్. సుదీర్ఘ కాలానికి హెడ్‌కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన రాహుల్ ద్రవిడ్ అనూహ్యంగా పదవి నుంచి వైదొలిగాడు. స్క్వాడ్‌లో మార్పులపై ఊహాగానాలు వినిపిస్తున్న వేళ ఈ వెటరన్ అకస్మాత్తుగా కోచింగ్ బాధ్యతలకు బైబై చెప్పేశాడు. దాంతో.. మరికొన్నాళ్లు తమ ఫ్రాంచైజీకి కోచ్‌గా ఉంటాడని భావించిన రాజస్థాన్‌కు ఇది ఊహించని షాక్. ఈ దిగ్గజ ప్లేయర్ రాజీనామా చేశాడనే విషయాన్ని రాజస్థాన్ యాజమాన్యం ధ్రువీకరించింది.'కొన్నేళ్లుగా రాజస్థాన్ రాయల్స్ జర్నీలో ద్రవిడ్ ఆటగాడిగా, కెప్టెన్‌గా, కోచ్‌గా కీలకంగా వ్యవహరిస్తూ వచ్చాడు. నవతరం క్రికెటర్లపై అతడి నాయకత్వం ఎంతో ప్రభావం చూపించింది. స్క్వాడ్‌లో విలువలు పెంపొందించాడు. ఫ్రాంచైజీలో ఒక మంచి




సంస్కృతికి శ్రీకారం చుట్టాడు. రాజస్థాన్ ఫ్రాంచైజీ నిర్మాణాత్మక కూర్పులో ద్రవిడ్‌కు కీలక బాధ్యతలు అప్పగించాలనుకున్నాం.కానీ, అతడు మాత్రం సున్నితంగా తిరస్కరించాడు. రాజస్థాన్ ఆటగాళ్లు, లక్షలాది మంది అభిమానులు కోచ్‌గా ద్రవిడ్ విశేషమైన సేవలకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నారు 'అని ఫ్రాంచైజీ ప్రకటనలో వెల్లడించింది. ద్రవిడ్ వైదొలగడంతో డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా ఉన్న కుమార సంగక్కరకు మళ్లీ కోచ్ పగ్గాలు అప్పగిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి.నిరుడు భారత జట్టుకు టీ20 వరల్డ్ కప్ అందించిన రాహుల్ ద్రవిడ్ 18వ సీజన్‌లో రాజస్థాన్ హెడ్‌కోచ్‌గా నియమితులయ్యాడు. సీజన్ ప్రారంభానికి ముందే ఎడమ పాదానికి గాయం కావడంతో చక్రాల కుర్చీలోంచే జట్టుకు సూచనలు, సలహాలు ఇచ్చాడు ద్రవిడ్. కానీ, అతడి మార్గనిర్దేశనంలో రాజస్థాన్ దారుణంగా విఫలైమంది. కెప్టెన్ సంజూ శాంసన్ గాయంతో కొన్ని మ్యాచ్‌లకు దూరమవ్వడం.. బౌలింగ్ యూనిట్ రాణించకపోవడంతో కేవలం నాలుగు విజయాలకే పరిమితమైంది.దాంతో.. తొమ్మిదో స్థానంతో నిరాశపరిచింది. పైగా సంజూ శాంసన్ జట్టును వీడేందుకు సిద్ధమైన నేపథ్యంలో ద్రవిడ్ రాజీనామా పలు సందేహాలుకు తావిస్తోంది. అయితే.. నిజమైన కారణం ఏంటనేది త్వరలోనే తెలియనుంది. ఐపీఎల్‌లో ద్రవిడ్ 2011 నుంచి 2015 మధ్య కాలంలో రాజస్థాన్‌కు ప్రాతినిధ్యం వహించాడు.


# టీమిండియా మెంటార్‌గా ధోనీ!

టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) స్పెషల్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. టీమిండియా మెంటార్‌గా కొనసాగాలని ధోనీని బీసీసీఐ కోరినట్లు వార్తలు వస్తున్నాయి. టీ20 ప్రపంచకప్ 2021 సమయంలో ధోనీని బీసీసీఐ తాత్కలిక మెంటార్‌గా నియమించింది. కేవలం ఆ టోర్నీ వరకే సేవలు అందించేలా ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత ధోనీకి ఎలాంటి బాధ్యతలు ఇవ్వలేదు. ఈ సారి మాత్రం ఇలా షార్ట్ టర్మ్ కాకుండా.. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అతని చురుకైన వ్యూహాలను సుదీర్ఘంగా వాడుకోవాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలోనే అతన్ని మరోసారి మెంటార్‌గా నియమించేందుకు సిద్ధమైనట్లు జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఈ ఆఫర్‌ను ధోనీ స్వీకరిస్తాడా? అనేది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా ప్రస్తుతం టీమిండియా హెడ్ కోచ్‌గా ఉన్న గౌతం గంభీర్ ఇందుకు అంగీకరిస్తాడా? అనేది కూడా ప్రశ్నార్ధకంగా మారింది. మెంటార్ ధోనీ విషయంలో గంభీర్ సానుకూలంగా ఉండకపోవచ్చని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అసలు ధోనీ అంటేనే గంభీర్‌కు పడదు.ధోనీ సారథ్యంలో భారత్ గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్ 2011 జట్లలో గంభీర్ కూడా సారథిగా ఉన్నాడు. ఈ రెండు టోర్నీల ఫైనల్లో గంభీర్ మెరుగైన ప్రదర్శన చేశాడు. కానీ ఈ గెలుపు క్రెడిట్ మొత్తం ధోనీకే దక్కిందని గంభీర్ అనేక ఇంటర్వ్యూల్లో అసంతృప్తి వ్యక్తం చేశాడు. సమష్టిగా రాణిస్తేనే విజయాలు దక్కుతుందని చెప్పే గంభీర్..




ధోనీని మెంటార్‌గా నియమించేందుకు స్వీకరిస్తాడా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఇటీవల ఈ ఇద్దరూ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న వీడియో వైరల్‌గా మారింది.ఐదేళ్ల క్రితమే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ.. కేవలం ఐపీఎల్ మాత్రమే ఆడుతున్నాడు. ప్రస్తుతం 44 ఏళ్లు ఉన్న ధోనీ.. వచ్చే ఏడాది ఐపీఎల్ ఆడుతాడా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. ధోనీ మాత్రం తాను ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పాడు. సీజన్ ప్రారంభానికి ముందు తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని చెప్పాడు.

# హర్మన్‌ప్రీత్ హ్యాట్రిక్.. భారత్ శుభారంభం!




ఆసియా కప్ పురుషుల హాకీ టోర్నీలో భారత జట్టు శుభారంభం చేసింది. శుక్రవారం మొదలైన ఈ టోర్నీలో భాగంగా జరిగిన పూల్ ఏ లీగ్ మ్యాచ్‌లో టీమిండియా 4-3 గోల్స్ తేడాతో చైనాను ఓడించింది. భారత జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్(20వ, 33వ, 47వ నిమిషాల్లో) హ్యాట్రిక్ గోల్స్ నమోదు చేసి భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో గోల్‌ను జుగ్‌రాజ్ సింగ్(18వ నిమిషం) నమోదు చేశాడు.చైనా తరఫున షిహావో డు(12వ నిమిషం), బెన్ హాయ్ చెన్(35వ నిమిషం), జీషెంగ్ గావో(41వ నిమిషం) చెరో గోల్ చేశారు. ఈ మ్యాచ్‌లో నమోదైన ఏడు గోల్స్ పెనాల్టీ కార్నర్‌ల ద్వారానే రావడం విశేషం. హ్యాట్రిక్ గోల్స్‌తో భారత విజయంలో కీలక పాత్ర పోషించిన హర్మన్‌ప్రీత్ సింగ్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డ్ లభించింది. హర్మన్‌ప్రీత్‌కు 200 డాలర్ల చెక్‌ను హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టిర్కీ అందజేశారు.తమకంటే తక్కువ ర్యాంక్ ఉన్న చైనాపై భారత్ సునాయస విజయం సాధిస్తుందని ఆశించినా.. ప్రత్యర్థి జట్టు నుంచి ఊహించని ప్రతిఘటన ఎదురైంది. భారత జట్టుకు మొత్తం 11 పెనాల్టీ కార్నర్‌లు లభించగా.. నాలుగింటిని మాత్రమే సద్వినియోగం చేసుకుంది. చైనా జట్టు ఆరు పెనాల్టీ కార్నర్‌ల్లో మూడింటిని గోల్స్‌గా మలిచింది. తొలి రోజు జరిగిన ఇతర లీగ్ మ్యాచ్‌ల్లో మలేసియా 4-1తో బంగ్లాదేశ్ జట్టుపై డిఫెండింగ్ ఛాంపియన్ సౌత్ కొరియా 7-0తో చైనీస్ తైపీపై జపాన్ 7-0తో కజకిస్తాన్‌పై, జపాన్ 7-0తో కజకిస్తాన్‌పై గెలుపొందాయి. భారత జట్టు తమ తదుపరి మ్యాచ్‌ను ఆదివారం జపాన్‌తో ఆడనుంది.

# రోహిత్ శర్మ మెడపై వేలాడుతున్న కత్తి..

భారత జట్టు కేప్టెన్ రోహిత్ శర్మ, టాప్ ఆర్డర్ బ్యాటర్ విరాట్ కోహ్లీలను వన్డే ఫార్మట్ నుంచి కూడా తప్పించడానికి భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు పెద్ద ప్లానే వేసినట్టు కనిపిస్తోంది. 2027 వరల్డ్ కప్ వరకూ ఆడాలనుకుంటోన్న వారిద్దరి ఆశలపై నీళ్లు చల్లడం దాదాపుగా ఖాయమైంది. పొమ్మనలేక పొగబెట్టిందనే వాదనలు వినిపిస్తోన్నాయి.దీనికి కారణం లేకపోలేదు. ఇటీవలే బ్రాంకో టెస్ట్ ను ఇంట్రడ్యూస్ చేసింది బీసీసీఐ. ఫిజికల్ చాలా క్లిష్టమైన టెస్ట్ ఇది. ఫాస్ట్ బౌలర్లలో ఫిట్‌నెస్ సమస్యలు తలెత్తిన నేపథ్యంలో ఈ టెస్ట్ ను ప్రవేశపెట్టింది. ఆటగాళ్లలో ఫిట్‌నెస్ స్థాయిని పెంచడం, మరీ ముఖ్యంగా ఏరోబిక్ సామర్థ్యాన్ని మెరుగుపర్చడమే దీని ముఖ్య ఉద్దేశ్యం.దీన్ని అడ్డుగా పెట్టుకుని రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీని వన్డే ఫార్మట్ నుంచి తప్పించే అవకాశాలు లేకపోలేదనే అభిప్రాయాలు వ్యక్తమౌతోన్నాయి. 2027 వన్డే ప్రపంచకప్ నాటికి రోహిత్ శర్మ వయస్సు 40 సంవత్సరాలు దాటేస్తాయి. 40 ఏళ్లు దాటిన ఓ ప్లేయర్ బ్రాంకో టెస్ట్ లో పాస్ కావడం అసాధ్యమనే అభిప్రాయాలు ఉన్నాయి.టీమిండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ ఇదే అంశంపై మాట్లాడారు. రోహిత్ శర్మను 2027 ప్రపంచకప్‌కు ముందే రిటైర్ చేయించడానికే బీసీసీఐ ఈ బ్రాంకో టెస్ట్ ను ప్రవేశపెట్టిందని అభిప్రాయపడ్డాడు. రోహిత్ శర్మ ఫిట్‌గా లేదని చాలా మందికి తెలుసునని, అయినప్పటికీ అతని అద్భుతమైన ప్రదర్శన కారణంగా బెంచ్ కే పరిమితం చేయడం బీసీసీఐ సాధ్యపడట్లేదని చెప్పాడు.ఈ పరిణామాల మధ్య రోహిత్ శర్మకు బీసీసీఐ నుంచి పిలుపు అందింది. బ్రాంకో టెస్ట్ కు అటెండ్ కావాల్సిందిగా ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 13వ తేదీన రోహిత్ శర్మ బ్రాంకో టెస్ట్ కు హాజరు కానున్నాడు. బెంగళూరులో బీసీసీఐకి చెందిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (అసీఇ)లో ఫిట్ నెస్ పరీక్షను ఎదుర్కోనున్నాడు.కోహ్లీ, రోహిత్, హార్దిక్ బయోపిక్స్‌కు సూటయ్యే తెలుగు హీరోలు ఎవరంటే!కోహ్లీ, రోహిత్, హార్దిక్ బయోపిక్స్‌కు సూటయ్యే తెలుగు హీరోలు ఎవరంటే!ఈ టెస్ట్ పైనే రోహిత్ శర్మ భవిష్యత్ ఆధారపడి ఉందనడంలో ఎటువంటి సందేహాలు అక్కర్లేదు. ఇందులో అతను వందశాతం ఫిట్ నెస్ ను నిరూపించుకుంటేనే నవంబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌లో ఆడగలడు. లేకపోతే- అతని కేరీర్ కు బీసీసీఐ బలవంతంగా తెరదించినట్టవుతుందనే అభిప్రాయాలు ఉన్నాయి.రోహిత్ శర్మ యో-యో టెస్ట్‌తో పాటు, కొత్తగా ప్రవేశపెట్టిన బ్రోంకో టెస్ట్‌కు కూడా హాజరుకావాల్సి ఉంది. న్యూజిలాండ్‌తో మార్చి 9న జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ తర్వాత రోహిత్ శర్మ ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడలేదు. చివరిసారిగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ తరఫున ఆడాడు.

# క్వార్టర్స్‌లోకి సాత్విక్-చిరాగ్ జోడి.. వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో పతకం ఖాయం!



న్యూఢిల్లీ: బ్యాడ్మింట్ వరల్డ్ చాంపియన్‌షిప్ లో భారత జోడికి పతకం ఖాయమైంది. ఇవాళ జరిగిన క్వార్టర్ ఫైనల్లో సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడి 21-12, 21-19 స్కోరుతో విజయం సాధించారు. మలేషియాకు చెందిన ఒలింపిక్ మెడలిస్టు జోడి ఆరన్ చియా, సోహ్ వూయి యిక్‌లపై గెలుపొందారు. సెమీస్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఇండియన్ జోడికి దాదాపు పతకం ఖాయమైనట్లే. పారిస్ ఒలింపిక్స్‌లో మలేషియా జోడి చేతిలో ఓడిన ఇండియన్ షట్లర్లు ఇవాళ ప్రతీకారం తీర్చుకున్నారు. కేవలం 43 నిమిషాల్లోనే ఈ మ్యాచ్‌ను ముగించారు.మ్యాచ్ గెలవడం అద్భుతంగా ఉన్నట్లు చిరాగ్ తెలిపాడు. మలేషియా ప్రత్యర్థులతో ఆడడం ఉత్సాహంగా ఉన్నట్లు చెప్పారు. చాలా సార్లు గట్టి పోటీ ఎదుర్కోవాల్సి వచ్చిందని, అయితే ఇవాళ గెలవడం నిజంగా సంతోషంగా ఉన్నట్లు చిరాగ్ చెప్పాడు. 2022 ఈవెంట్‌లో సాత్విక్-చిరాగ్ జోడి బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు మరో పతకాన్ని గెలుచుకోనున్నారు.ఏషియన్ గేమ్స్ చాంపియన్స్‌గా నిలిచిన భారత జోడి మెన్స్ డబుల్స్ సెమీఫైనల్లో 11వ సీట్ ప్లేయర్లు చెన్ బో యాంగ్, లియు యితో తలపడనున్నారు. సెమీస్‌లో ఆడుతున్నప్పుడు అండర్‌డాగ్స్ ఎవరూ ఉండరని చిరాగ్ అన్నాడు. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు క్వార్టర్స్‌లో ఓడిన విషయం తెలిసిందే.

# బెంగళూరు తొక్కిసలాట ఘటన.. ఆర్‌సీబీ కీలక ప్రకటన



బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట ఘటనపై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఖీఅః) యాజమాన్యం కీలక ప్రకటన చేసింది. మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు నష్ట పరిహారం ప్రకటించింది.ఒక్కో బాధిత కుటుంబానికి రూ.25 లక్షలు ఇవ్వనున్నట్లు శనివారం ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రకటన విడుదల చేసింది. బెంగళూరులో జరిగిన దురదృష్టకర ఘటన ఆర్‌సీబీ కుటుంబానికి తీవ్ర బాధను కలిగించినట్లు పేర్కొంది. బాధిత కుటుంబాలకు అండగా ఉండేందుకు ఆర్‌సీబీ కేర్స్ పేరిట ఫండ్ ఏర్పాటు చేసినట్లు తెలిపింది.కాగా, ఇప్పటికే ఆర్‌సీబీ బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఖీఅః కేర్స్ పేరిట ఫండ్ ఏర్పాటు చేసి గాయపడిన వారికి సాయం చేస్తామని అప్పట్లో ప్రకటించింది. ఇప్పుడు నష్ట పరిహారం రూ.25 లక్షలుగా ప్రకటించడం గమనార్హం.పద్దెనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్‌ని (ఎఖఒ 2025) గెలుచుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టును సత్కరించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని కర్ణాటక ప్రభుత్వం జూన్ 4న నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీవ్ర విషాదాంతమైన విషయం తెలిసిందే. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట జరిగి 11 మంది మరణించగా, సుమారు 50 మంది గాయపడ్డారు.

# చరిత్ర సృష్టించిన జమ్మూకశ్మీర్ బౌలర్ .. 47 ఏళ్ల క్రితం నాటి కపిల్‌దేవ్ రికార్డు బ్రేక్

న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్ పేస్ బౌలర్ ఆకిబ్ నబీ .. దేశవాళీ క్రికెట్‌లో కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. నార్త్ జోన్ బౌలర్ దులీప్ ట్రోఫీ మ్యాచ్‌లో వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీసుకున్నాడు. ఈస్ట్ జోన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో అతను ఈ రికార్డును నెలకొల్పాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో 28 ఏళ్ల బౌలర్ తన పేస్‌తో అదరగొట్టాడు. ఇన్నింగ్స్ 53వ ఓవర్‌లో వరుసగా విరాట్ సింగ్, మానిషి, ముక్తార్ హుసేన్ వికెట్లను తీసుకున్నాడు. ఆ తర్వాత ఓవర్‌లో తొలి బంతికే సూరజ్ సింధూ జైస్వాల్ వికెట్‌ను తీసుకున్నాడతను.దులీప్ ట్రోఫీ టోర్నీలో హ్యాట్రిక్ తీసిన బౌలర్లలో కపిల్ దేవ్ ఫస్ట్ ఉన్నారు. 1978లో నార్త్ జోన్ వర్సెస్ వెస్ట్ జోన్ మ్యాచ్‌లో కపిల్ హ్యాట్రిక్ తీశాడు. ఆ తర్వాత 2001లో వెస్ట్ జోన్ వర్సెస్ ఈస్ట్ జోన్ మ్యాచ్‌లో సాయి రాజ్ బహుతులే హ్యాట్రిక్ తీశాడు. తాజాగా జరుగుతున్న మ్యాచ్‌లో నబీ 10.1 ఓవర్లలో 28 రన్స్ ఇచ్చి 5 వికెట్లు తీసుకున్నాడు.బౌలర్ నబీ 2020లో జమ్మూకశ్మీర్ తరఫున అరంగేట్రం చేశాడు. ఆ ఏడాది క్వార్టర్స్‌లో కర్నాటకపై మూడు వికెట్లు తీసుకున్నాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో వికెట్లు తీయలేదు. ఆ సీజన్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడి 24 వికెట్లు తీసుకున్నాడు. 18.50 యావరేజ్‌తో రెండు సార్లు అయిదేసి వికెట్లు తీసుకున్నాడు. ఆ తర్వాత రెండేళ్ల పాటు అతను క్రికెట్ ఆడలేదు. మళ్లీ గత సీజన్‌లో రంజీ ట్రోఫీ మ్యాచుల్లో చెలరేగాడు. 9 మ్యాచుల్లో 13 సగటుతో అతను 49 వికెట్లు తీసుకున్నాడు.



# కార్పో'రేట్' వైద్యం.. సంక్షోభంలో ఆరోగ్యం..పట్టించుకునే వారెవరు?




వైద్యో నారాయణో హరి అంటారు. అంటే వైద్యుడు ఆ విష్ణుమూర్తితో సమానం. ధన్వంతరి వారసులుగా రోగాలతో బాధపడే వారికి సేవ చేయాల్సిన వైద్యులు ప్రస్తుతం కార్పొరేట్లుగా వైద్యాన్ని వ్యాపారం చేశారు. ఆసుపత్రికి వెళ్లిన దగ్గర నుండి, ఆసుపత్రి నుండి బయటకు వచ్చేవరకు డాక్టర్ అపాయింట్మెంట్ నుండి, టెస్టులు, మందులు ఇలా అన్నిటితోను వ్యాపారమే చేస్తున్నారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో సామాన్యుల జేబులు గుల్ల సామాన్యులు ప్రైవేట్ ఆసుపత్రికి వెళితే జేబులు గుల్ల అవ్వడం తప్ప, వారికి చేకూరే ప్రయోజనం పెద్దగా కనిపించడం లేదు. ఇంకా నిబద్ధతతో పని చేస్తున్న వైద్యులు ఉన్నారు, కాబట్టి సమాజంలో చాలా మంది రోగాల నుండి బయటపడి ఆరోగ్యంగా జీవిస్తున్నారు. కానీ ఇదే సమయంలో పవిత్రమైన వైద్య వృత్తిలో కొనసాగుతూ కేవలం దోపిడీయే లక్ష్యంగా పెట్టుకుని ట్రీట్మెంట్ చేస్తున్న వైద్యులు కూడా లేకపోలేదు. కార్పొరేట్ వైద్యంలో ప్రతీ దానికో రేటు ఒక సామాన్యమైన వ్యక్తి అనారోగ్యంతో ఒక డాక్టర్ దగ్గరికి వెళితే, డాక్టర్ అపాయింట్మెంట్ ఫీజు ఆ డాక్టర్ కి ఉన్న పేరును బట్టి 5వందల రూపాయల నుంచి వెయ్యి రూపాయల వరకు ఉంటుంది. ఇంకా పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులలో అయితే 1500రూపాయల వరకు ఉంది అన్నా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. ఇక డాక్టర్ దగ్గరికి వెళ్లి చెక్ చేయించుకున్న తర్వాత, టెస్టుల పేరుతో తర్వాత దోపిడీ మొదలవుతుంది. డయాగ్నస్టిక్ సెంటర్స్ నుండి డాక్టర్ లకు కమీషన్లు డాక్టర్ రాసిన టెస్టులు చేయించుకోవాలంటే డాక్టర్ సూచించిన డయాగ్నస్టిక్ సెంటర్ కు మాత్రమే వెళ్లాలి. అక్కడ మాత్రమే టెస్టులు చేయించుకుని రావాలి. ఇక ఇలా డాక్టర్ డయాగ్నస్టిక్ సెంటర్ ను సూచించిన డయాగ్నస్టిక్ సెంటర్ నుండి డాక్టర్లకు కమిషన్ అందుతుంది. ప్రస్తుతం కార్పొరేట్ ఆసుపత్రులలో ఉన్న వైద్యులు చేస్తున్న దందాలలో ఇది ఒకటి. ఫార్మా కంపెనీలతో వైద్యుల టై అప్ ఇక టెస్ట్ రిపోర్టులు వచ్చిన తర్వాత డాక్టర్ వాటిని పరిశీలించి మందులు ప్రిస్క్రైబ్ చేయాలి. ఇక ఆ మందులు డాక్టర్లు వివిధ కంపెనీలతో పెట్టుకున్న టై అప్ ఆధారంగా రాస్తారు. మెడిసిన్ యొక్క జనరిక్ రాయకుండా, పలానా టాబ్లెట్లు తీసుకోండి అని ప్రిస్క్రైబ్ చేస్తారు. ఒక్కో కంపెనీ టాబ్లెట్లు వివరీతమైన ధర ఉంటుంది. కొందరు ధనార్జనే ధ్యేయం అయిన వైద్యులు అది అవసరం లేకున్నప్పటికీ మనకు సూచిస్తారు. మందులతోనూ వైద్యుల దందా దాని ద్వారా సదరు మందుల కంపెనీల నుండి డాక్టర్లకు భారీగానే బహుమతులు అందుతాయి. ఇక ఆ మెడిసిన్స్ సదరు ఆసుపత్రిలోనే కొనుక్కోవాలి, బయట కొనుక్కుందాం అన్నా దొరకనివి రాస్తారు. ఇక డాక్టర్ గారు సూచించారని గుడ్డెద్దు చేలో పడ్డట్టు ఆయన రాసిన మందులను రోగులు కొనుగోలు చేస్తున్నారు. దీంతో కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లిన సామాన్యుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. కార్పొరేట్ ఆసుపత్రుల తీరుతో ఆరోగ్య సంక్షోభం ఇంత ఖర్చు పెట్టి సరైన వైద్యం జరిగిందా అంటే వందలో 70 మంది లేదు అని చెబుతున్నారు. రాష్ట్రంలో కార్పొరేట్ ఆసుపత్రుల తీరును ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడీకి అడ్డు, అదుపు లేకుండా పోతుందని లబోదిబోమంటున్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల పుణ్యమా అంటూ ఆరోగ్య సంక్షోభం నెలకొందని పలువురు వాపోతున్నారు.

# డయాబెటిక్ న్యూరోపతి గురించి తప్పక తెలుసుకోండి.. ఫుల్ డీటెయిల్స్ ఇవే!



భారతదేశంలో డయాబెటిక్ న్యూరోపతి చాలా మందిని ప్రభావితం చేస్తోంది. రోజు రోజుకూ డయాబెటిక్ న్యూరోపతి బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతుంది. ఇది మధుమేహం వల్ల వచ్చే ఒక తీవ్రమైన నరాల సమస్య. దీనివల్ల నరాలకు నొప్పి, నష్టం కలుగుతుంది. ఈ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే, దాని కారణాలు, లక్షణాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం. డయాబెటిక్ న్యూరోపతిపై అవగాహన చాలా అవసరం. డయాబెటిక్ న్యూరోపతికి కారణాలు చాలాకాలం పాటు రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండటం వల్ల వచ్చే సమస్య డయాబెటిక్ న్యూరోపతి. దీని కారణంగా శరీరంలోని నరాలు దెబ్బతింటాయి. రక్తంలో చక్కెరను సరిగా నియంత్రించకపోవడం, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు డయాబెటిస్ న్యూరోపతికి ప్రధాన కారణాలు. డయాబెటిక్ న్యూరోపతితో బాధపడే వాళ్ళు ముందు ఈ లక్షణాలను గుర్తించి వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి. ముందుగానే దీనిని గుర్తిస్తే సమర్థవంతంగా తగ్గించుకోవటానికి వీలవుతుంది. డయాబెటిక్ న్యూరోపతి లక్షణాలు సాధారణంగా చేతులు, కాళ్ళలో తిమ్మిర్లు, మంట లేదా నొప్పి ఉండటం వంటి లక్షణాలు గమనిస్తే డయాబెటిక్ న్యూరోపతితో బాధ పడుతున్నారని గుర్తించాలి. కొంతమందికి కండరాలు బలహీనపడటం, నడవడానికి ఇబ్బంది పడటం వంటివి కూడా ఉంటాయి. ఈ లక్షణాలను ముందుగానే గుర్తించడం వల్ల వాటిని సమర్థవంతంగా నియంత్రించవచ్చు. " డయాబెటిస్ తో వచ్చే నరాల నొప్పుల నివారణ, నిర్వహణ ఇలా రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడం ముఖ్యంగా డయాబెటిక్ న్యూరోపతి నివారణకు చాలా ముఖ్యం. డయాబెటిస్ తో నరాల సంబంధిత సమస్యలు రాకుండా ఉండాలంటే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సమతుల్య ఆహారం తీసుకోవడం ముఖ్యం. నిరంతరం వైద్యుల సలహా తీసుకోవడం, రెగ్యులర్ చెకప్‌లు చేయించుకోవడం కూడా అవసరం' భారతదేశంలో షుగర్ వ్యాధి కేసులు పెరుగుతున్నందున, డయాబెటిస్ న్యూరోపతి కూడా చాలా ఎక్కువగా కనిపిస్తోంది. ఈ సమస్య గురించి అవగాహన పెంచుకోవడం వల్ల ప్రారంభ దశలోనే గుర్తించి, చికిత్స అందించడం సులభమవుతుంది. పూర్తిగా నరాలకు నష్టం జరిగే దాకా చూడకుండా ఆదిలోనే జాగ్రత్త పడితే దీని నుండి బయటపడవచ్చు.

# బ్రౌన్ రైస్‌తో ఎవరికి ప్రయోజనం - ఏ సమయంలో తింటే మంచిది..!?




ఈ మధ్య కాలంలో ఆహారం పైన శ్రద్ధ పెరిగింది. రోజూ తినే తెల్ల అన్నానికి బదులుగా బ్రౌన్ రైస్ తినడం ఎక్కువైంది. రోగాల బారిన పడకుండా ఉండాలంటే అందుకు బ్రౌన్ రైస్ ఎంతగానో దోహదం చేస్తుంది. బ్రౌన్ రైస్‌ను తింటేనే అధికంగా పోషకాలు లభిస్తాయి. దీన్ని రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. ఇవి మనకు రోగాలు రాకుండా రక్షిస్తాయి. బ్రౌన్ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్దకాన్ని తగ్గించటంతో మధుమేహ వ్యాధి గ్రస్తులకు మేలు చేస్తుంది. దీంతో పాటుగా అనేక ఆరోగ్య పరమైన ప్రయోజనాలు ఉన్నాయి. బ్రౌన్ రైస్‌ను తింటే అందులో ఉండే మెగ్నిషియం, సెలీనియం గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. బీపీని నియంత్రణలో ఉంచుతాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. బరువు తగ్గాలని చూస్తున్నవారు రోజూ బ్రౌన్ రైస్‌ను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. బ్రౌన్ రైస్‌లో ఫైబర్ ఉండడం, తక్కువ గ్లైసీమిక ఇండెక్స్ విలువ ఉండడం కారణంగా ఈ రైస్‌ను తింటే పిండి పదార్థాలు నెమ్మదిగా రక్తంలో గ్లూకోజ్‌గా మారుతాయి. దీంతో ఆహారం తిన్న వెంటనే షుగర్ లెవల్స్ పెరగవు. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. కనుక షుగర్ ఉన్నవారు తెల్ల అన్నంకు బదులుగా బ్రౌన్ రైస్‌ను తింటుంటే ఎంతో ఉపయోగం ఉంటుంది. సాధారణ వైట్ రైస్ కన్నా బ్రౌన్ రైస్‌లో విటమిన్లు, మినరల్స్ అధిక మొత్తంలో ఉంటాయి. ఈ బ్రౌన్ రైస్‌లో అధికంగా ఉండే మెగ్నిషియం మన శరీరంలో 300కు పైగా జీవ రసాయనిక క్రియలను నిర్వహిస్తుంది. నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కండరాలను ప్రశాంతంగా మారేలా చేస్తుంది. బ్రౌన్ రైస్‌లో ఉండే సెలీనియం యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది థైరాయిడ్ గ్రంథిని ఆరోగ్యంగా ఉంచుతుంది. కనుక థైరాయిడ్ ఉన్నవారు బ్రౌన్ రైస్‌ను రోజూ తింటుంటే మేలు జరుగుతుంది. బ్రౌన్ రైస్‌లో అనేక రకాల బి విటమిన్లు సైతం అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంతో పాటు మెటబాలిజంను మెరుగు పరుస్తాయి.

# మీ కంటిలో ఈ లక్షణాలు ఉన్నాయా- అసలు నిర్లక్ష్యం చేయద్దు..!!




వయసుతో సంబంధం లేకుండా కంటి సమస్యలు పెరిగిపోతున్నాయి. కంటి సమస్యలతో బాధ పడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. చిన్న వయసులోనే కంటి పరంగా అనేక సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. అయితే, కంటి సమస్యల్లోని కొన్ని లక్షణాలు శరీరంలోని ఇతర భాగాల పనితీరుకు సంకేతాలుగా ఉంటాయి. దీంతో.. కంటి సమస్య వచ్చిన వెంటనే అప్రమత్తం కావాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆలస్యం చేయటం ద్వారా కొత్త సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. కంటిలో కొన్ని లక్షణాలను మాత్రం అసలు నిర్లక్ష్యం చేయవద్దని చెబుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా కంటి సమస్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా గ్లకోమా అనే సమస్య ఎంత వేగంగా గుర్తిస్తే అంత మంచిదంటున్నారు నిపుణులు. ఇది కంటి నరాలను దెబ్బతీసి, చికిత్స చేయకపోతే కోలుకోలేని దృష్టి లోపానికి దారితీస్తుందని చెబుతున్నారు. గ్లకోమా దీని ప్రారంభ లక్షణాలు కనిపించవని, చాలామందిలో ఈ వ్యాధి ముదిరిపోయిన తర్వాతే బయట పడుతుందని చెబుతున్నారు. కంటిలో ఒత్తిడి పెరగడం వల్ల ఆప్టిక్ నాడి దెబ్బతింటుందని, దృష్టి లోపం నెమ్మదిగా తగ్గుతుందంటున్నారు. గ్లకోమా సాధారణంగా నెమ్మదిగా, నొప్పి లేకుండా అభివృద్ధి చెందుతుంది. గ్లకోమాలో మొదట వస్తువులను పక్కల నుంచి చూసే సామర్థ్యం నెమ్మదిగా తగ్గుతుంది. కొంతమందికి దృష్టి అప్పుడప్పుడు అస్పష్టంగా లేదా మసకబారినట్లు.. నైట్?టైంలో లైట్ల చుట్టూ రంగుల వలయాలు, ముఖ్యంగా లైట్ల చుట్టూ ఇంద్రధనస్సు లాంటి కాంతి వలయాలు కనిపిస్తాయి. ఇది కంటి ఒత్తిడి పెరగడానికి ఒక సంకేతం. అదే విధంగా ఒక కంటిలో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి, తగ్గిన లేదా మబ్బుగా ఉన్న దృష్టి, వికారం లేదా వాంతులు, కళ్లు ఎర్రబడటం, కన్ను ఉబ్బినట్లు అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. కుటుంబంలో ఎవరికైనా గ్లకోమా ఉంటే, మీకు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. మయోపియా ఉన్నవారికి ఓపెన్ యాంగిల్ గ్లకోమా, దూర దృష్టి ఉన్నవారికి యాంగిల్-క్లోజర్ గ్లకోమా వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. వీటితో పాటుగా అధిక రక్తపోటు, మధుమేహం వంటి కొన్ని సమస్యల వల్ల గ్లకోమా వచ్చే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని పరిశోధనలు చెబుతున్నాయి. త్వరగా గుర్తించి చికిత్స తీసుకుంటే కంటిచూపు అంత మెరుగ్గా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

# వాము- మెంతుల్లో ఏది బెటర్?- ఓ లుక్కేయండి



ఆహారం జీర్ణం కావడానికి, జీవక్రియను మెరుగుపరచడానికి, బరువు తగ్గడానికి వాడే వంటింటి చిట్కాలలో వాము (అజ్వైన్), మెంతకి చాలా ప్రాముఖ్యత ఇస్తారు. బరువు తగ్గడానికి ఈ రెండింటిలో ఏది బాగా ఉపయోగపడుతుంది? ఈ రెండింటి ప్రయోజనాలు, వీటిని బాగా నానబెట్టి లేదా మరిగించిన నీటిని ఎప్పుడు తాగాలి? కొవ్వును తగ్గించడానికి ఏది మంచిది అనే వాటి గురించి వివరంగా తెలుసుకుందాం. వాము వాటర్ వల్ల కలిగే ప్రయోజనాలు.. వాము జీర్ణశక్తిని మెరుగుపర్చడంలో అద్భుతంగా పని చేస్తుంది. దీన్ని నానబెట్టడం లేదా మరిగించడం ద్వారా తయారయ్యే నీటిని తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ' వాములో థైమోల్ ఉంటుంది. ఇది గ్యాస్ట్రిక్ జ్యూస్‌ల ఉత్పత్తిని పెంచి, జీర్ణక్రియ, జీవక్రియను వేగవంతం చేస్తుంది. అలాగే అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. జీవక్రియ మెరుగుపడటం వల్ల శరీరం కొవ్వును సమర్థవంతంగా, తగిన మోతాదులో ఉపయోగించుకుంటుంది. ఫలితంగా శరీర బరువును తగ్గించుకోవచ్చు. ఖాళీ కడుపుతో వాము నీటిని తాగడం మంచిది. మెంతి వాటర్.. ' భారత్ కు పాకిస్థాన్ వార్నింగ్" మెంతుల్లో పీచు అధికంగా ఉంటుంది. ఆకలిని నియంత్రించగలుగుతుంది. తద్వారా అనవసరమైన చిరుతిళ్ళను తగ్గించుకోవచ్చు. అలాగే- రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది. క్రమం తప్పకుండా మెంతి నీటిని తీసుకోవడం వల్ల ప్రేగులకూ చాలా మంచిది. వాటి పనితీరు ఎంతగానో మెరుగుపడుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. రాత్రిపూట నానబెట్టిన మెంతిని ఉదయం తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. వాము, మెంతి నీరు రెండింటికీ వాటికవే ప్రత్యేక ప్రయోజనాలు ఉన్నాయి. జీవక్రియ మందగించడం, అజీర్ణం లేదా తరచుగా ఉబ్బరం వంటి సమస్యలతో బాధపడేవారికి వామునీరు బాగా పనిచేస్తుంది. దినచర్యల్లో భాగంగా చక్కెరను ఎక్కువగా తీసుకునే వారికి మెంతి నీరు చాలా బెటర్. ఈ రెండింటినీ కలిపి తీసుకోవచ్చు. చాలా మంది వాము, మెంతి నీటిని వారంలో మార్చి మార్చి తీసుకుంటుంటారు. దీనివల్ల శరీరానికి ఎటువంటి ఇబ్బందీ ఉండదు. ఈ రెండింటినీ తీసుకోవడం వల్ల అధిక ప్రోటీన్, పీచుపదార్థాలు ఉన్న సమతుల్య ఆహారం లభించినట్టవుతుంది. సంపూర్ణ ఆరోగ్యం కోసం క్రమం తప్పకుండా వ్యాయామం, తగినంత నిద్ర అవసరం. ఈ వ్యాసం సమాచార ప్రయోజనాల కోసం మాత్రమే. అజ్వైన్, మెంతి నీరు బరువు నియంత్రణకు సహకరిస్తాయి. ఫలితాలు- దాన్ని ఉపయోగించే వ్యక్తి ఆహారపు అలవాట్లను బట్టి మారుతూ ఉంటాయి. వీటిని వాడటానికి ముందు డాక్టర్లను సంప్రదించడం మంచిది.




# అలాంటి పాత్రలు కావాలంటున్న నాని బ్యూటీ.. వర్కౌట్ అవుతుందా?



చాలామంది నటీనటులు ఎన్ని సినిమాల్లో నటించినా కూడా తమకి నచ్చే జానర్ లు,పాత్రలు కొన్ని ఉంటాయి. అలాంటి సినిమాల్లో నటించి తమ డ్రీమ్ ఫుల్ ఫిల్ చేసుకోవాలి అనుకుంటారు.అలా తాజాగా నాని హీరోయిన్ కూడా నా టార్గెట్ అదే అని..అలాంటి సినిమాలు చేయడం ఇష్టం అంటోంది. మరి ఇంతకీ ఆ బ్యూటీ ఎవరో కాదు కోమలి ప్రసాద్.. శైలేష్ కొలను డైరెక్షన్లో వచ్చిన హిట్ మూవీ ఫ్రాంచైజీస్ ఎంత బాగా హిట్ అయ్యాయో చెప్పనక్కర్లేదు.విశ్వక్ సేన్ తో మొదలైన హిట్ ది ఫస్ట్ కేస్,అడివి శేష్ తో హిట్ ది సెకండ్ కేస్, నానితో హిట్-3 ఇలా కొనసాగుతూ వచ్చాయి.అంతేకాదు శైలేష్ కొలను మైండ్లో ఇంకా చాలా సీక్వెల్స్ కూడా ఉన్నాయి అని చెప్పుకొచ్చారు. అలా శైలేష్ కొలను ఇప్పటివరకు చేసిన ఈ మూడు సినిమాలు బ్లాక్ బస్టర్ అయ్యాయి. ఈ సినిమాల్లో కోమలి ప్రసాద్ కూడా పోలీస్ ఆఫీసర్ పాత్రలో అడివి శేష్ అలాగే నాని పక్కన కనిపించింది. అయితే ఈ సినిమాల్లో కోమలి ప్రసాద్ సహాయకపు పాత్రలో నటించగా.. దాని గురించి తాజాగా సోషల్ మీడియాలో ఒక నెటిజన్ పోస్ట్ పెట్టారు. మీరు హిట్ ఫ్రాంచైజీలో సహాయకపు పాత్రలో నటిచినందుకు బాధపడకండి.ఇలాంటి పోలీస్ పాత్రలో నటించే అవకాశం చాలా తక్కువ మందికి వస్తుంది. మీరు ఆ పాత్ర కోసం చాలా కష్టపడి.. ఆ పాత్రలో చాలా బాగా నటించారు అని పోస్ట్ పెట్టాడు.అలాంటి పాత్రలు చేయాలని ఉంది - కోమలి ప్రసాద్సదరు నెటిజన్ పెట్టిన పోస్ట్ కి కోమలి ప్రసాద్ రిప్లై ఇస్తూ.. "నేను హిట్ ఫ్రాంచైజీలో భాగమైనందుకు ఎప్పుడు బాధపడలేదు.అంతేకాదు ఈ సినిమాలో నటించినందుకు చాలా హ్యాపీగా ఉన్నాను. అలాగే ఒక పెద్ద హీరో పక్కన పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించడం మామూలు విషయం కాదు.. ఇలాంటి అవకాశం చాలా తక్కువ మందికి వస్తుంది. కానీ నాకు ఈ ఛాన్స్ వచ్చినందుకు ఎంతో ఆనందగా ఉన్నాను. అలాగే నాకు వచ్చిన ఈ ఛాన్స్ నా పాత్ర గురించి ప్రేక్షకులకు తెలుసు.. హిట్ ఫ్రాంచైజీలో నటిస్తున్న సమయంలో నా నటనను మెచ్చి ఎంతో మంది అభిమానులకు నేను దగ్గరయ్యాను.. హిట్ ఫ్రాంచైజీ తర్వాత ఇలాంటి విభిన్న సినిమాలు ఎన్నో నటించగలను అనే నమ్మకం నాలో కలిగింది. నాకు ఉన్న డ్రీమ్.. ఏంటంటే ఐకానిక్ మార్షల్ ఆర్ట్స్ రివెంజ్ డ్రామా అయినటువంటి కిల్ బిల్ వంటి పూర్తిస్థాయి యాక్షన్ సినిమాలో నటించాలన్నదే నా కోరిక".. అంటూ తన డ్రీమ్ బయట పెట్టింది..కోమలి ప్రసాద్ సినిమాలు..కోమలి ప్రసాద్ సినిమాల విషయానికి వస్తే.. నేను సీతాదేవి అనే సినిమాతో టాలీవుడ్లోకి అడుగుపెట్టిన ఈ హీరోయిన్.. ఆ తర్వాత నెపోలియన్, అనుకున్నది ఒకటి అయినది ఒకటి, రౌడీ బాయ్స్, సెబాస్టియన్ ఖఅ524, హిట్ -2, హిట్-3 వంటి సినిమాల్లో నటించింది. అలాగే పలు వెబ్ సిరీస్ లలో కూడా నటించింది.



# రెడ్డి గారి డ్రీమ్ ప్రాజెక్ట్ షురూ... ఇదే చివరిదా?

టాలీవుడ్ చరిత్రలో నిలిచి పోయే విధంగా సినిమాలు తీసిన గొప్ప దర్శకులు చాలా మంది ఉన్నారు. వారిలో ఎస్వీ కృష్ణారెడ్డి ఒకరు అనడంలో ఎలాంటి సందేహం లేదు. 1990ల్లో ఆయన నుంచి వచ్చిన ప్రతి సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ముఖ్యంగా యమలీల, ఘటోత్కచుడు, శుభలగ్నం, నెంబర్ 1 ఇలా చాలా సినిమాలు ట్రెండ్ సెట్టర్గా నిలిచాయి. ఆయన వేసిన కామెడీ ట్రాక్, ఆయన చేసిన స్పెషల్ సాంగ్స్ గురించి ఇప్పటికీ మనం మాట్లాడుకుంటూనే ఉన్నాం అంటే ఆయన స్థాయి ఏంటి, ఆయన గొప్పతనం ఏంటి అనేది అర్థం చేసుకోవచ్చు. అంతటి గొప్ప దర్శకుడు ఇప్పటికీ సినిమాలు తీస్తూనే ఉన్నాడు. కానీ ఇప్పుడు ఆయన సినిమాలు ఎందుకు తీస్తున్నాడా అని ఆయన అభిమానులు, ఆయన సన్నిహితులు కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నుంచి వచ్చిన సినిమాలన్నీ డిజాస్టర్లుగా నిలుస్తున్నాయి.యమలీల 2 ఫ్లాప్గత 20 ఏళ్లుగా రెడ్డి గారి నుంచి వచ్చిన సినిమాల్లో ఏ ఒక్కటి హిట్ కాలేదు. కొన్ని సినిమాలు వచ్చాయనే విషయం కూడా ప్రేక్షకులకే కాదు, ఇండస్ట్రీ వర్గాల వారికి, మీడియా సర్కిల్స్లోనూ తెలియదు, గుర్తు లేదు. తన సూపర్ హిట్ మూవీ యమలీల ను మళ్లీ చూపించాలనే ఉద్దేశంతో యమలీల 2 ను చేసిన రెడ్డి గారు తీవ్రంగా నిరుత్సాహ పరిచారు. ఆ సినిమా తర్వాత దాదాపు పదేళ్లు గ్యాప్ తీసుకుని చేసిన ఆర్గానిక్ మామ హైబ్రీడ్ అల్లుడు సినిమా సైతం డిజాస్టర్గా నిలిచింది. ఇరవై ఏళ్లుగా హిట్ లేకున్నా ఎస్వీ కృష్ణ రెడ్డి సినిమాలను తీయడం మాత్రం మానడం లేదు. ఆయన మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. ఈసారి తన డ్రీమ్ ప్రాజెక్ట్ను లైన్లో పెట్టాడు. సుదీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్న హిట్ను కొట్టాలనే పట్టుదలతో ఉన్నాడని ఆయన సన్నిహితులు అంటున్నారు.దిల్ రాజు, వినాయక్ గెస్ట్లుగాఎస్వీ కృష్ణారెడ్డి చాలా కాలంగా 'వేదవ్యాస' అనే సినిమాను చేయాలి అనుకుంటున్నాడట. ఈ కథ ఆయన వద్దకు వచ్చి చాలా కాలం అయింది. కొన్ని కారణాల వల్ల వాయిదా వేస్తూ వస్తున్నాడు. ఈ సమయంలో ఆయన తన డ్రీమ్ ప్రాజెక్ట్ను పూర్తి చేయాలని నిర్ణయించుకోవడం ఖచ్చితంగా పెద్ద విషయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ లేడీ ఓరియంటెడ్ కథను




రెడ్డి గారు మొదలు పెట్టారు. ఈ సినిమా పూజా కార్యక్రమాల్లో ప్రముఖ నిర్మాత దిల్ రాజు, దర్శకుడు వినాయక్, అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వివి వినాయక్ క్లాప్ కొట్టగా, దిల్ రాజు చిత్ర యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సినిమాతో రెడ్డి గారు మళ్లీ ఫామ్లోకి రావాలని అతిథులు ఆకాంక్షిస్తూ తమ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. రెగ్యులర్ షూటింగ్ వెంటనే మొదలు పెట్టబోతున్నట్లు యూనిట్ సభ్యులు పేర్కొన్నారు.ంటలవతీబితిబవఎవనిబిఈ సినిమా కథ రీత్యా హీరోయిన్ను సౌత్ కొరియా నుంచి దించారని తెలుస్తోంది. కొరియన్ నటి జున్ హ్యూన్ జీ ఇప్పటికే ఇండియా వచ్చింది. ఆమెపైనే క్లాప్ కొట్టి మరీ షూటింగ్ ప్రారంభించారు. రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించి ఏకధాటిగా షూటింగ్ చేస్తారని సమాచారం అందుతోంది. ఈ సినిమాలో సున్నితమైన అంశాలను చూపించబోతున్నట్లు ఎస్వీ కృష్ణారెడ్డి సన్నిహితులు అంటున్నారు. ఇప్పటికే హిట్ లేక ఢీలా పడ్డ కృష్ణారెడ్డి ఈ సినిమాతో అయినా పుంజుకుంటారా అనేది చూడాలి. ఇండస్ట్రీలో మాత్రం కొందరు ఈ సినిమా రెడ్డి గారి చివరి సినిమా కావచ్చు అని విశ్లేషిస్తున్నారు. ఆయన మాత్రం ఇది తన డ్రీమ్ ప్రాజెక్ట్ అంటున్నారు, కానీ చివరి సినిమా అని మాత్రం అనడం లేదు. కనుక ఆయన నుంచి మరిన్ని సినిమాలు వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అభిమాని కోసం మెగా భరోసా

హీరోలపై ఒక్కొక్కరు ఒక్కోలా అభిమానం చాటుకుంటారు. కొందరు పాదయాత్రలు, సైకిల్ యాత్రలు అంటూ కిలోమీటర్లు మేర ప్రయాణిస్తున్నారు. రీసెంట్ గా పవన్ కళ్యాణ్ కోసం కర్నూలు జిల్లా ఆదోని నుంచి అమరావతికి సైకిల్ యాత్ర చేపట్టిన మెగా మహిళా అభిమాని రాజేశ్వరి.. పవర్ స్టార్ ను కలిసి మాట్లాడి ఆశీర్వాదం తీసుకున్నారు.ఇప్పుడు ఆమె కర్నూలు నుంచి హైదరాబాద్ కు సైకిల్ యాత్ర చేపట్టారు. అభిమాన హీరో మెగాస్టార్ చిరంజీవిని కలిసేందుకు కొన్ని వందల కిలోమీటర్లు సైకిల్ ను తొక్కుతూ ప్రయాణించారు. ఆ సమయంలో సంఘీభావం తెలుపుతూ మెగా ఫ్యాన్స్ కూడా కొన్ని



ప్రాంతాల్లో రాజేశ్వరి సైకిల్ యాత్రలో పాల్గొన్నారు. ఇప్పుడు ఆమె హైదరాబాద్ చేరుకున్నారు.అయితే చిరంజీవి పట్ల ఆమెకున్న అచంచలమైన సంకల్పం, నిజమైన అభిమానం ఆమె కష్టతరమైన ప్రయాణానికి ఆజ్యం పోశాయి. తాజాగా ఆమె, తన పిల్లలతో కలిసి చిరంజీవిని కలిశారు. అందుకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. చిరు.. ఆమె అభిమానం పట్ల హృదయపూర్వకంగా స్పందించారు.చిరంజీవికి రాఖీ కట్టిన రాజేశ్వరి, దేవుడు ఇచ్చిన సోదరుడిగా భావించారు. అనంతరం తమ అభిమాన హీరోను కలిసిన క్షణంలో భావోద్వేగానికి కూడా గురయ్యారు. కన్నీళ్లు పెట్టుకోగా.. మెగాస్టార్ ఆమెను ఓదార్చారు. అయితే చిరు కూడా తన మంచి మనసు చాటుకున్నారు. సంప్రదాయంగా చీరను ఆశీర్వదిస్తూ ఆమెకు అందించారు.అంతేకాదు.. ఆమె పిల్లల చదువుకు సపోర్ట్ చేస్తానని మాట ఇచ్చారు. పిల్లలను చక్కగా చదువుకుని ఉద్యోగాలు చేయాలని చెప్పారు. తల్లిని మంచిగా చూసుకోవాలని కూడా తెలిపారు. తద్వారా.. రాజేశ్వరి కుటుంబానికి ప్రకాశవంతమైన, మరింత సురక్షితమైన భవిష్యత్తును అందిస్తానని తెలిపారు. ఇప్పుడు ఆ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.చిరంజీవి హామీ.. చర్యకు మించి ఉంటుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అది ఆయన వ్యక్తిత్వానికి, తన సొంత కుటుంబంలా చూసుకునే అభిమానులతో లోతైన బంధానికి నిదర్శనమని కొనియాడుతున్నారు.

# సుందరి భీగీ సారి కూడా ఓపెనింగ్స్ తెచ్చి పెట్టలేదు..!

జాన్వీ కపూర్ చాలా ఆశలు పెట్టుకుని హిందీలో చేసిన మరో మూవీ 'పరం సుందరి'. సిద్దార్థ్ మల్హోత్ర హీరోగా నటించిన ఈ సినిమాకు తుషార్ జలోటా దర్శకత్వం వహించాడు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచి బాలీవుడ్ ప్రేక్షకుల్లోనే కాకుండా సౌత్ ప్రేక్షకుల్లోనూ అంచనాలు పెరుగుతూ వచ్చాయి. ఎందుకంటే ఈ సినిమా సౌత్ ఇండియా నేపథ్యంలో తెరకెక్కింది. ఎక్కువగా కేరళలో ఈ సినిమాను షూటింగ్ చేయడంతో పాటు, శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ కావడం వల్ల పరమ్ సుందరి సినిమాను హిందీ ప్రేక్షకులతో పాటు సమానంగా సౌత్ ప్రేక్షకులు చూడాలి అనుకున్నారు. సినిమా నుంచి వచ్చిన ఒక్కొక్క అప్డేట్ సినిమాపై అంచనాలు మరింతగా పెంచాయి అనడంలో సందేహం లేదు. కానీ చివరకు సినిమా ఓపెనింగ్స్ విషయంలో చాలా నిరుత్సాహంను చవి చూసింది.బుక్ మై షో లో పరం సుందరి బుకింగ్స్ సాధారణంగా సౌత్ ఇండియాలో ముఖ్యంగా టాలీవుడ్, కోలీవుడ్లో ఈ స్థాయి పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యి, హైప్ వస్తే ఖచ్చితంగా పెద్ద హీరోల స్థాయిలో సినిమాలు ఓపెనింగ్ను దక్కించుకుంటాయి. కానీ పరమ్ సుందరి బాలీవుడ్లో అడ్వాన్స్ బుకింగ్ విషయంలో చాలా నిరాశను మిగిల్చింది. బుక్ మై షో ఇతర బాక్సాఫీస్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం అడ్వాన్స్ బుకింగ్ ద్వారా దేశం మొత్తం మీద కనీసం 35 వేల టికెట్లు అమ్ముడు పోలేదు. ఇది బాలీవుడ్ ఇండస్ట్రీ పరిస్థితికి అద్దం పడుతోంది. మహావతార్ నరసింహా సినిమా విడుదలైన నెల రోజుల తర్వాత కూడా వీకెండ్ లో లక్షకు పైగా టికెట్లు అమ్ముడు పోతున్నాయి. కానీ పరమ్ సుందరి కి మాత్రం పెద్దగా బుకింగ్ కావడం లేదు.జాన్వీ కపూర్ పరం సుందరి షోపరమ్ సుందరి నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పూర్తి స్థాయి రివ్యూలు వచ్చిన తర్వాత, మౌత్ టాక్ను అనుసారం ముందు ముందు షో లు, రాబోయే రోజుల కలెక్షన్స్ ఆధారపడి ఉంటాయి. ఇప్పటి వరకు పరమ్ సుందరి ఓపెనింగ్స్ విషయంలో చాలా నిరుత్సాహపరిచింది అంటూ బాక్సాఫీస్ వర్గాల వారు అంటున్నారు. జాన్వీ కపూర్ అందం, సిద్దార్థ్ మల్హోత్ర యొక్క గత చిత్రాల ఫలితాల నేపథ్యంలో పరమ్ సుందరి విడుదల రోజు వరకు ఖచ్చితంగా రూ.10 కోట్లకు మించి అడ్వాన్స్ బుకింగ్ ద్వారా రాబడుతుందని అంతా భావించారు. కానీ అనుకున్నది తలకిందులు అయింది, అడ్వాన్స్ బుకింగ్ మరీ ఇంత నీరసంగా ఉంటుందని ఊహించలేదని స్వయంగా బాక్సాఫీస్ విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు.భీగీ సారి పాటలో జాన్వీ అందాల ఆరబోత ఈ సినిమాలోని భీగీ సారి పాట లో జాన్వీ కపూర్ చీర కట్టి రెయిన్ డాన్స్ చేసింది. ఈ మధ్య కాలంలో చీర కట్టులో తడిసిన అందాలతో డాన్స్ చేసిన హీరోయిన్స్ చాలా తక్కువ మంది ఉంటారు. సిద్దార్థ్, జాన్వీ కపూర్ల రెయిన్ డాన్స్, రొమాంటిక్ నెంబర్కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో సినిమా కి ఖచ్చితంగా పాజిటివ్ బజ్ క్రియేట్ అవుతుందని అంతా భావించారు. ఆ పాట విడుదల సమయంలో సినిమా గురించి ప్రముఖంగా చర్చ జరిగింది.



దాన్ని చూసి ఖచ్చితంగా మినిమం ఓపెనింగ్స్ ను అంతా ఆశించారు. కానీ తీరా చూస్తే సినిమా ఓపెనింగ్స్ విషయంలో తీవ్రంగా నిరాశను చవిచూడాల్సి వచ్చింది. సినిమాకు పాజిటివ్ టాక్ దక్కి, హిట్ వైపు దూసుకు పోయి, భారీ వసూళ్లను పరమ్ సుందరి దక్కించుకుంటుందేమో చూడాలి. జాన్వీ కపూర్ ఈ సినిమాతో అయినా బాలీవుడ్లో బ్రేక్ దక్కించుకుంటుందా అనేది అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**